## ఐరోపా నుంచి పూర్తి మద్దతు ఉందనేది మరోసారి స్పష్టమైంది

అమెరికా: అగ్రరాజ్యం అమెరికాతో సంబంధాలపై ఉక్రెయిన్ అధినేత జెలన్‌స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు ఉక్రెయిన్ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని, అమెరికాతో ఖనిజాల ఒప్పందానికి తాను సిద్ధమేనని పేర్కొన్నారు. అమెరికాతో సంబంధాలను కాపాడుకోగలనని, నిర్మాణాత్మక సంభాషణ కోసం అమెరికా అధ్యక్షుడు ఆహ్వానిస్తే మరోసారి భేటీకి వెళతానని చెప్పారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో శ్వేతసౌధంలో జరిగిన చర్చలు రసాభాసగా మారడంతో ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయకుండానే జెలెన్‌స్కీ బయటకు వచ్చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆదివారం ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ముగింపుపై చర్చించేందుకు లండన్‌లో ఐరోపా దేశాధినేతలతో జెలెన్‌స్కీ సమావేశమయ్యారు. అనంతరం తాజా పరిణామాలపై స్పందిస్తూ సోషల్ మీడియాలో వీడియో సందేశం విడుదల చేశారు. ఐరోపా నుంచి తమకు పూర్తి మద్దతు ఉందనేది మరోసారి స్పష్టమైందన్న జెలెన్ స్కీ .. శాంతి పునరుద్ధరణ అనే ప్రధాన అంశంపై అంతా ఐక్యంగా ఉన్నామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో తమకు వాస్తవమైన భద్రతా హామీలు ముఖ్యమన్నారు. యుఎస్ నుంచి తమకు అందుతున్న సాయంపై ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని, వారికి కృతజ్ఞతలు తెలుపని రోజు లేదని అన్నారు. సుదీర్ఘ యుద్ధం కాదు.. మాకు శాంతి కావాలి. అందుకే భద్రతా హామీలు ముఖ్యమని చెబుతున్నామని జెలెన్‌స్కీ పునరుద్ఘాటించారు.

## కుటుంబం కంటే పార్టీయే ముఖ్యం

ఢిల్లీ: బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి సంచలన ప్రకటన చేశారు. తన మేనల్లుడు అకాశ్ ఆనంద్‌ను పార్టీకి సంబంధించిన అన్ని కీలక పదవుల నుంచి తప్పిస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడుగా ఉన్న అకాశ్ తండ్రి ఆనంద్ కుమార్‌తో పాటు రాజ్యసభ సభ్యుడు రామ్ జీ గౌతమ్‌ను బీఎస్పీ జాతీయ సమన్వయకర్తలుగా నియమించారు. లక్నోలో ఆదివారం జరిగిన పార్టీ అఫీస్ బేరర్ల సమావేశంలో మాయావతి కీలక ప్రకటనలు చేశారు. తాను బతికున్నంత వరకూ పార్టీలో తన రాజకీయ వారసుడంటూ ఎవరూ ఉండరని ఆమె స్పష్టం చేశారు. మార్చి 15న నిర్వహించనున్న పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జయంతి వేడుకలకు సంబంధించిన ప్రణాళికలను వివరించారు. కాన్షీరామ్ సిద్ధాంతాలను పార్టీ ఎప్పటికీ నిబద్ధతతో పాటిస్తుందని చెప్పిన మాయావతి.. తనకు పార్టీయే ముఖ్యమని, ఆ తర్వాతే కుటుంబమని పేర్కొన్నారు. పార్టీ విధానాలకు హాని కలిగించేలా తన పేరును ఎవరైనా దుర్వినియోగం చేస్తే వెంటనే తొలగిస్తామని ఆమె హెచ్చరించారు. బీఎస్పీని రెండు వర్గాలుగా చీల్చి బలహీన పరిచే ప్రయత్నం చేసిన ఆకాశ్ మామ అశోక్ సిద్ధార్థ్‌ను గత నెల పార్టీ నుంచి బహిష్కరించామని, ఇప్పుడు మేనల్లుడు ఆకాశ్‌ను సైతం పార్టీ బాధ్యతల నుంచి తప్పించినట్లు వివరించారు.

## 9 నెలల తర్వాత భూమి మీదకు వస్తున్న సునీతా విలియమ్స్

ఢిల్లీ: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమి మీదకు వచ్చే తేదీపై నాసా ఇప్పటికే స్పష్టత ఇచ్చింది. తొమ్మిది నెలలుగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే ఉంటున్న వారిద్దరు ఈ నెల 19న భూమి మీదకు వస్తారని నాసా తెలిపింది. ఇందుకుగానూ నాసా, స్పేస్ ఎక్స్ చేపట్టిన క్రూ-9 మిషన్‌ను ఇప్పటికే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ క్రూ-9 మిషన్ ద్వారానే తిరిగి భూమి మీదకు రానున్నారు. క్రూ-9 సిబ్బందిని రిలీవ్ చేసేందుకు వెళ్లే క్రూ-10 ప్రయోగం ఈ నెల 12న జరగనుంది. మైక్రోగ్రావిటీ ఉండే పరిసరాలలో సునీతా విలియమ్స్ తొమ్మిది నెలలుగా ఉంటుండడంతో ఆమెకు ఆరోగ్య సమస్యలు ఎదురయ్యాయి. తాజా నివేదిక ప్రకారం.. సునితా విలియమ్స్ తీవ్రమైన ఎముక సాంద్రత తగ్గింది. అలాగే, కంటి సమస్యలు, శరీరంలో బలహీనతతో ఆమె బాధపడుతున్నట్లు తెలిసింది. అంతరిక్షంలో ఉండే మైక్రోగ్రావిటీలో ఎక్కువ కాలం ఉండడం వల్ల శరీరంపై తీవ్రమైన దుష్ప్రభావాలు పడతాయి. తీవ్రమైన శారీరక, మానసిక సమస్యలు ఎదురయ్యే ముప్పు ఉంటుంది. దీన్ని బట్టి నాసా వ్యోమగామి సునితా విలియమ్స్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై నిపుణులు పలు వివరాలు చెబుతున్నారు. సునీతా విలియమ్స్ కండరాల బలహీనతతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. మనిషి శరీరం చాలా కాలం పాటు మైక్రోగ్రావిటీకి గురైనప్పుడు కండరాలు బరువును భరించలేవు. దీంతో కండరాల బలహీనతకు ఇది దారితీస్తుంది. కాళ్లు, తొడల వెనుక భాగం వంటి భాగాల్లో ఈ సమస్యలు ఎదురవుతాయి. వ్యోమగాములు చాలా కాలం మైక్రోగ్రావిటీకి గురైనప్పుడు వారి కండర ద్రవ్యరాశిలో 20 శాతం వరకు కోల్పోతారని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే, ఇన్ని నెలల పాటు అక్కడ ఉన్నవారిలో ఎముకల సాంద్రత తగ్గుతుంది. దీంతో ఫ్రాక్చర్ల ముప్పు అధికంగా ఉంటుంది. వ్యోమగాములు స్పేస్‌లో నెలకు 1-2 శాతం ఎముకల సాంద్రతను కోల్పోతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే, హృద్రోగ సమస్యలు కూడా రావచ్చు. న్యూరోవెస్టిబ్యులర్ సమస్యలు కూడా ఎదుర్కొనే అవకాశం ఉంది. సునీతా విలియమ్స్ కంటి సంబంధించి కూడా తీవ్రమైన సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది.

## ఇప్పుడు స్టాలిన్.. అప్పుడు చంద్రబాబు..

### సీఎం ల నోట ఒకే మాట

అమరావతి: పిల్లలను కనండి ప్లీజ్ అంటూ ఒకరు కాదు కాదు ఏకంగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కామెంట్స్ చేయడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతోంది. ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాటల్లో ఆంతర్యం ఏమిటని జోరుగా చర్చ జరుగుతోంది. గత కొంత కాలంగా ఏ సభలో మాట్లాడినా సరే పిల్లలను కంటేనే మనం బాగుంటాం.. దేశం బాగుంటుందని చంద్రబాబు పిలుపునిస్తున్నారు. అంతటితో ఆగకుండా ఒక అడుగు ముందుకేసి ఇద్దరికంటే ఎక్కువ సంతానం ఉన్నవారికే స్థానిక సంస్థల్లో పోటీ చేసేలా చట్టం తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పుడు లేటెస్ట్ గా నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ సీఎం స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. కొత్తగా పెళ్లైన జంటలు త్వరగా పిల్లల్ని కనాలని కోరారు. నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో తానే చెప్పానని.. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయని వెల్లడించారు. వారికి మంచి తమిళ పేర్లు పెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రుల మాటలను పరిశీలిస్తే ఏపీలో వృద్ధుల జనాభా పెరుగుతోంది. ఇలానే కొనసాగితే భవిష్యత్తులో పని చేసేందుకు మానవ వనరులు తగ్గే ప్రమాదం ఉంది. రాష్ట్రం కోసం విజన్ 2047 అంటున్న చంద్రబాబు.. అందుకే పిల్లలను కనాల్సిందేనని పిలుపునిస్తున్నట్టు అభిప్రాయపడుతున్నారు. స్టాలిన్ కూడా లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజనలో తమిళనాడులో సీట్లు తగ్గకుండా ఉండేందుకు ఇలా మాట్లాడారని చెబుతున్నారు. దేశ వ్యాప్తంగా లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన వ్యవహారంపై చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వానికి, తమిళనాడులోని డీఎంకేకి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే తమిళనాడులో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని సీఎం వాపోయారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే పిల్లలని కనాలని కోరారు. అంతకు ముందు కూడా కొళత్తూర్ లోని ఓ వివాహ వేడుకలో పాల్గొన్న క్రమంలో ముఖ్యమంత్రి ఇదే విషయాన్ని ప్రస్తావించారు. పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. జనాభా ఆధారంగా పునర్విభజన ఇది జరిగితే రాష్ట్రంలో 8 నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఢిల్లీ బడ్జెట్ పై బీజేపీ ప్రభుత్వం దృష్టి

న్యూఢిల్లీ: ఢిల్లీ బడ్జెట్ పై బీజేపీ ప్రభుత్వం దృష్టి సారించింది. బడ్జెట్ రూపకల్పనలో ప్రజలు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరింది. ఢిల్లీ బడ్జెట్‌ను మార్చి 24-26 మధ్య ప్రవేశపెట్టనున్నట్టు ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రకటించారు. అన్ని వర్గాల ప్రజల సూచలను చేరుస్తూ 'వికసిత్ ఢిల్లీ' విజన్‌ను బడ్జెట్ ప్రతిబింబిస్తుందని సోమవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. "ఈ బడ్జెట్ 'వికసిత్ ఢిల్లీ' బడ్జెట్. ఇందులో ప్రజలు ఇచ్చే సూచనలను చేర్చే ప్రయత్నం చేస్తున్నాం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మహిళలకు ఆర్థిక సాయం, కాలుష్య నియంత్రణ, పేదలకు చవకగా నాణత్య కలిగిన ఆహారం, వయోవృద్ధులకు హెల్త్ ఫెసిలిటీ, గంగా జలాల ప్రక్షాళన వంటి హామీల అమలుకు ప్రయత్నిస్తున్నాం" అని రేఖా గుప్తా తెలిపారు. మహిళా సమ్మాన్ యోజనతో సహా బీజేపీ ఇచ్చిన హామీలన్నింటినీ బడ్జెట్‌లో చేర్చనున్నట్టు సీఎం తెలిపారు. మార్చి 5న దీనిపై చర్చించేందుకు మహిళా సంస్థలన్నింటినీ విధాన సభకు ఆహ్వానిస్తున్నామనీ, బడ్జెట్‌పై వారంతా తగిన సూచనలు, సలహాలు ఇవ్వవచ్చని చెప్పారు. బడ్జెట్‌పై సలహాలను వాట్సాప్ నెంబర్ (9999962025)కు పంపాలని ప్రజలను ఆమె కోరారు.

## అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

మొదటి పేజి తరువాయి




71,480 మందిలో ఇప్పటికే 700 మంది ఇంటి నిర్మాణం ప్రారంభించారు. వాటికి గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో జియో ఫెన్సింగ్ చేశారు. ఇళ్లకు ముగ్గు పోసుకున్న ప్రాంత ఫొటోలను, అక్షాంశ రేఖాంశాల ఆధారంగా వివరాలను ప్రత్యేక యాప్ లో నిక్షిప్తం చేశారు. తనిఖీకి వచ్చినప్పుడు అదే ప్రాంతంలో ఇంటి నిర్మాణం ఉండాలి. చోటు మారితే జియో ఫెన్సింగ్ ఆధారంగా సులభంగా గుర్తిస్తారు. ఆ నిర్మాణం ఫొటో యాప్ లో క్యాప్చర్ కాదు. దీంతో అధికారులు ఆ ఇంటి నిర్మాణాన్ని అనర్హత జాబితాలో చేర్చుతారు. దీంతో తొలుత ముగ్గులు పోసిన వద్దనే ఇంటి నిర్మాణం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇదిలాఉంటే.. ఇళు ప్రారంభించిన వారికి తొలి విడత నగదు అందజేత విషయంపై ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మొదటి దశలో నిర్మించబోతున్న ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం త్వరలో తొలి విడత డబ్బులు జమ చేయనుంది. ఈ నెల 15 నాటికి ఈ ఇళ్లకు సంబంధించిన తొలి విడత ఆర్థిక సాయాన్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు అవసరమయ్యే రూ.715 కోట్ల మొత్తాన్ని సిద్ధం చేసుకుని గృహనిర్మాణ శాఖకు అందించనుంది. ఆ తరువాత వాటిని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. మరోవైపు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద తెలంగాణకు మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం 25వేల ఇళ్లు మంజూరు చేసింది. వీటి రూపంలో రూ. 375కోట్లు కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందుతుంది. మార్చి నాటికి ఈ నిధులను ఖర్చు చేయాల్సి ఉంటుంది.

# రూ.1000 కోట్ల పెట్టుబడి....2 వేల మందికి ఉపాధి

మొదటి పేజి తరువాయి

ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఎండీ, చైర్మన్ రాహుల్ ముంజల్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ సీఈవో శ్రీవాత్సన్ అయ్యర్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ ఎండీ ఉజ్వల్ ముంజల్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ సీఈవో కౌసిక్ మన్నా, ఓహ్మియం సీఈవో ఆర్నే బాలంటైన్ పాల్గొన్నారు.

లక్ష్యానికి తొలి అడుగు ఇది

స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో పేర్కొన్నట్టుగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలి అడుగు అవుతుందన్నారు. రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 కింద 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, క్లీన్ ఎనర్జీలో రూ.10 ట్రిలియన్ పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం ఉందన్నారు. శిలాజ ఇంధనాలపై ఆంధ్రప్రదేశ్ ఆధారపడటం తగ్గించడానికి, 2070 నాటికి భారతదేశం యొక్క నెట్-జీరో లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి, ముడి చమురు దిగుమతులను తగ్గించడానికి, ఇంధన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. "గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌తో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ జైత్రయాత్ర మొదలు కావాలని కోరుకుంటున్నాను. రాష్ట్రంలో వాణిజ్యానికి ఉన్న అనుకూల విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్‌కు సహకారం అందిస్తాయి" అని ముఖ్యమంత్రి చెప్పారు.



ఎన్నో వనరులు...వినియోగించుకోండి

విస్తారమైన తీరప్రాంతం, లోతైన సముద్ర ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్... దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ అనువైందని ముఖ్యమంత్రి అన్నారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో రెండు వేల మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నెలకొల్పడంతో తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు.

ప్రాజెక్టుతో ఎన్నో లాభాలు

రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏడాదికి 54 టన్నులకు పెంచుకునే అవకాశం ఉంది. ఏడాదికి 206 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణంలోకి ఏడాదికి 190 నుంచి 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుంది. మొత్తమ్మీద 8 శాతం నుంచి 10 శాతం ఉద్గారాల తగ్గింపు సాధ్యమవుతుంది.

## చేతిలో కెమెరా.. ముందు సింహం.. ప్రధాని మోదీ సఫారీ..




ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. సోమవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా, ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ జాతీయ ఉద్యానవనంలో జంగిల్ సఫారీని ఆస్వాదించారు. ఆదివారం రాత్రి గిర్ జాతీయ ఉద్యానవనంలో ఉన్న రాష్ట్ర అటవీ శాఖ అతిథి గృహం సింగ్ సదన్‌కు ప్రధాని మోదీ చేరుకున్నారు. రాత్రి విశ్రాంతి తర్వాత సోమవారం ఉదయం జంగిల్ సఫారీకి వెళ్ళారు. ఆదివారం సాయంత్రం ప్రధాని మోదీ సోమనాథ్ ఆలయంలో ప్రార్థనలు చేశారు.

మోదీకి ఎదురొచ్చిన సింహాలు..

ప్రధాని మోదీ సఫారీలో వెళ్తుండగా నేషనల్ పార్క్‌లో సింహాలు సూర్యరశ్మిని ఆస్వాదిస్తూ కనిపించాయి. ఆ దృశ్యాలను తన చేతిలోని కెమెరాలో బంధిస్తూ ముందుకు సాగారు. మధ్యలో ఒకచోట జీపు ఆపించి ప్రధానమంత్రి పలాష్ పువ్వులు కోశారు. వసంతకాలంలో మాత్రమే ఈ పువ్వులు విరబూస్తాయి. ఈ విశేషాలను చెప్తూ వన్యప్రాణులను సంరక్షించి, వాటి వైవిధ్యాన్ని కాపాడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**జాతి భవిష్యత్తు మీ చేతుల్లోనే..**

ఈ భూమిపై జీవవైవిధ్యం, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 'ఈ రోజు ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా, ఈ భూమి అద్భుతమైన జీవవైవిధ్యాన్ని కాపాడటానికి మన అంకితభావాన్ని ప్రకటిద్దాం' అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వామ్యులు అవ్వాల్సిన అవసరం ప్రధాని పేర్కొన్నారు. ఈ జాతుల భవిష్యత్తును రక్షించండి. వన్యప్రాణులను కాపాడటంలో భారతదేశం చేస్తున్న కృషిని చూసి గర్విస్తున్నట్లు తెలిపారు.

ప్రాజెక్ట్ లయన్ కోసం.. రూ.2900 కోట్లు..

గిర్ జాతీయ ఉద్యానవనంలో ఆసియా సింహాలకు సంబంధించిన ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2900 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధి ద్వారా ఆసియా సింహాల సంరక్షణ పనులు జరుగుతాయి. ప్రస్తుతం ఆసియా సింహాలు కేవలం గుజరాత్‌లోనే ఉన్నాయి. ఇవి 9 జిల్లాల్లోని 53 తాలూకాల్లో దాదాపు 30 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నివసిస్తున్నాయి. జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాలియాలో వన్యప్రాణుల కోసం 'జాతీయ రిఫెరల్ సెంటర్' కూడా నిర్మిస్తున్నారు. అలాగే, వన్యప్రాణులను ట్రాక్ చేయడానికి గిర్ నేషనల్ పార్క్‌లో ఒక పర్యవేక్షణ కేంద్రం, ఆసుపత్రిని నిర్మించారు. లయన్ సఫారీ ఆస్వాదించాక జాతీయ వన్యప్రాణి బోర్డు ఏడవ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. జాతీయ వన్యప్రాణి బోర్డులో సిడిఎస్, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, ఎన్‌జీఓ ప్రతినిధులు, వన్యప్రాణి అధికారులు, రాష్ట్ర కార్యదర్శులు సహా 47 మంది సభ్యులు ఉన్నారు. సమావేశం తర్వాత, ప్రధాని మోదీ గిర్ జాతీయ ఉద్యానవన మహిళా ఉద్యోగులతో కూడా సమావేశమయ్యారు.

## మార్చి 8లోగా మహిళలకు నెలకు రూ.2,500లపై స్పష్టత ఇవ్వాల్సిందే

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలను నెరవేర్చకుంటే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8లోగా మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం సహా హామీలపై కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు ఒత్తిడి తెచ్చేందుకు ఎమ్మెల్సీ కవిత 'పోస్టు కార్డు ఉద్యమాన్ని' ప్రారంభించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10,000 పోస్టు కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. హామీలను అమలు చేయకుంటే లక్షలాది పోస్టు కార్డులను సోనియా గాంధీకి పంపుతామని కవిత స్పష్టం చేశారు."ఏ సోనియా గాంధీ పేరు చెప్పి మహిళల ఓట్లు అడిగారో, అదే సోనియాకు లక్షల పోస్టు కార్డులు పంపి మహిళల ఆగ్రహాన్ని తెలియజేస్తాం" అని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మభ్యపెట్టి మోసం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. మహిళా సంక్షేమం పేరుతో తప్పుడు హామీలతో మోసం చేస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. సీఎం రేవంత్ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న హామీకి, కేవలం ఒక పెట్రోల్ పంపు ప్రారంభించడమే సమాధానమా? అని ప్రశ్నించారు.మహిళా సమాఖ్యలకు ప్రతి జిల్లాలో ఒక పెట్రోల్ పంపు కల్పిస్తే వేలాది మంది మహిళలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, అందుకు బదులుగా నెలకు రూ.2,500 ఆర్థిక సహాయాన్ని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేయాలి అనే హామీని అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. వడ్డీ లేని రుణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని ధ్వజమెత్తారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ రాయితీ బకాయిలను చెల్లించలేదని, ఇప్పుడు రూ.20 లక్షల రుణ పరిమితిని పెంచాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేయడం మానవత్వం కాదని మండిపడ్డారు.వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతోందని ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని ఆరోపించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ 20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కాబట్టి వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని 20 లక్షలకు పెంచాలని, అభయహస్తం నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేసి కాంగ్రెస్ పార్టీ మానవత్వాన్ని మంటకలిపిందని మండిపడ్డారు.రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై నేరాల శాతం 20 శాతం పెరిగాయని డీజీపీ వెల్లడించారని, ఆడబిడ్డలకు రక్షణపై ప్రభుత్వం సమీక్షించి ప్రకటన చేయాలని సూచించారు. అలాగే, మహిళా కార్మికులను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన సదుపాయాలు కల్పించడం లేదని, మహిళా కార్మికులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించాలని ప్రతిపాదించారు.అంగన్ వాడీ కార్మికుల జీతాలను పెంచుతామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని ఆరోపించారు. అంగన్ వాడీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఢాంబికాలు పలుకుతోందని, కానీ ఆ పోస్టులను కేసీఆర్ హయాంలోనే సృష్టించారని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఆడపిల్లలకు ఫీజు రియింబర్స్ మెంట్ చేయడం లేదని, దదాంతో తల్లిదండ్రులు వారిని చదువు మానిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ అన్ని అంశాలపై దృష్టి పెట్టి సమస్యలను, డిమాండ్లను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు.

## శాసన మండలిలో అధికారపక్షం కుప్పిగంతులు

విజయవాడ: దేశ చరిత్రలో సీఎం హోదాలో చంద్రబాబు మాట్లాడినట్లు ఎవరూ మాట్లాడలేదని సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. శాసన మండలి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. 'దేశ చరిత్రలో సీఎం హోదాలో చంద్రబాబు మాట్లాడినట్లు ఎవరూ మాట్లాడలేదు. రుషికొండ భవనాల నిర్మాణంలో అవినీతి జరిగితే కాంట్రాక్టర్లకు బిల్లులు ఎందుకు చెల్లించారు? అని ప్రశ్నించారు. రుషికొండ నిర్మాణలపై విచారణకు సిద్ధం ఉన్నామని బొత్స స్పష్టం చేశారు. శాసన మండలిలో అధికారపక్షం కుప్పిగంతులేసింది. సచివాలయ భవనాలపై మంత్రి అచ్చెన్నాయుడికి క్లారిటీ లేదు. తాత్కాలిక భవనాలు అని ఎప్పుడూ చెప్పలేదని అచ్చెన్నాయుడు చెబుతున్నారు. అలాంటప్పుడు కొత్తగా నిర్మాణాలకు టెండర్లు పిలవడమెందుకు. వైఎస్సార్‌సీపీ వాళ్లకు పనిచేయొద్దని ముఖ్యమంత్రి ఎలా చెబుతారంటే సమాధానం లేదు. చంద్రబాబు మాదిరి ఇంత వరకూ ఏ ముఖ్యమంత్రి మాట్లాడలేదు. లబ్ధిదారుల్లో పార్టీలు చూడటమేంటి. రుషికొండ భవనాల్లో అక్రమాలు జరిగితే ఎందుకు బిల్లులు చెల్లించారు.నిజంగా అవినీతి జరిగితే ఎంక్వైరీ వేయండి. రాజధాని కోసం సుమారు మూడు నాలుగు లక్షల కోట్లు ఖర్చు అవుతుంది. గతంలో టీడీపీ ప్రభుత్వం రాజధానికి రూ.6 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. బడ్జెట్ పై చర్చను డైవర్ట్ చేయడానికి టీడీపీ సభ్యులు ప్రయత్నం చేశారు.ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాయాల్సిన అవసరం మాకేంటి. అధికారంలో ఉన్నది వాళ్లా..మేమా. ఆడలేక మద్దెల ఓడ అన్నట్లుంది కూటమి నేతల తీరు'అని మండిపడ్డారు.

## టన్నెల్ లో చిక్కుకున్న వారిని బయటకు తీసుకురండి..!

హైదరాబాద్: ఎస్ఎల్బీసీ టన్నెల్ ఘటనపై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్. టన్నెల్ ఘటన జరిగి 10 రోజులైనా కార్మికుల ఆచూకీ లేకపోవడం ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలైంది. దీనిపై ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి. టన్నెల్ సహాయక చర్యలో ఆర్మీ, సింగరేణ రెస్క్యూ టీం, ఎన్డీఆర్ఎఫ్ లు పాల్గొన్నాయన్నారు ఏజీ. ఘటన జరిగిన నాటి నుంచి 24 గంటల పాటు సహాయక చర్యలు కొనసాగిస్తూనే ఉన్నామని హైకోర్టు తెలిపారు సుదర్శన్ రెడ్డి. సహాయక చర్యలను ప్రభుత్వం సైతం క్షుణ్ణంగా పరిశీలిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఏజీ వివరాలను నమోదు చేసిన హైకోర్టు.. ఈ పిల్ పై విచారణ ముగించింది. కాగా, ఎస్-ఎల్‌బీసీ టన్నెల్‌లో పదో రోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. టన్నెల్‌లో టీబీఎం మిషన్ కటింగ్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. అలాగే, నేడు కన్వేయర్ బెల్టు పునరుద్ధరణ చర్యలను అధికారులు చేపట్టారు. పిల్లర్ వేసి కన్వేయర్ బెల్టును విస్తరించనున్నారు. ఇక, టన్నెల్‌లో ఊరుతున్న నీటితో పనులకు ఆటంకం కలుగుతోంది. మరోవైపు.. టన్నెల్‌లో ఏడు మీటర్ల లోతు తవ్వినా కూడా కార్మికుల ఆచూకీ లభ్యం కావడం లేదు. జీపీఆర్ టెక్నాలజీ విఫలం కావడంతో గందరగోళం ఏర్పడుతోంది. పది రోజులుగా టన్నెల్‌లో ఉన్న వారి కోసం కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది. గత నెల 22వ తేదీన శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) తొలి సొరంగం పైకప్పు కుప్పకూలడంతో గల్లంతైన 8 మంది కార్మికుల ఆచూకీ తెలియరాలేదు. కార్మికులను బయటికి తీసుకొచ్చేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ సహాయక బృందాలు 10 రోజులుగా చేస్తున్నప్రయ త్నాలు ఇంకా ఫలించలేదు.

## త్వరలోనే మెగా డీఎస్సీ మంత్రి నారా లోకేశ్



అమరావతి: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టుల భర్తీకి త్వరలోనే మెగా డీఎస్సీ ప్రకటిస్తామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీలో వెల్లడించారు. వైసీపీ సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ (సంతనూతలపాడు), ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి (రాజంపేట), రేగం మత్స్యలింగం (అరకు), బి. విరూపాక్షి (ఆలూరు) పంపిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ శాసనసభలో సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల హయాంలో ఒక్క డీఎస్సీ కూడా విడుదల చేయలేదని మంత్రి విమర్శించారు. గత 30 ఏళ్లలో టీడీపీ ప్రభుత్వాల హయాంలో 13 డీఎస్సీలను నిర్వహించి, 1,80,272 టీచర్ పోస్టులను భర్తీ చేసిందని గుర్తు చేశారు. ఇక రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌లో 2014-19 మధ్య చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం 2014,18,19లలో మూడు డీఎస్సీలు నిర్వహించిందన్నారు. తద్వారా 16,701 టీచర్ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి గణాంకాలను మంత్రి లోకేశ్ వివరించారు.

## కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ భేటీ

మొదటి పేజి తరువాయి

రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ చర్చించారు. సీఎం వెంట తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఉన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం, భీమా ఎత్తిపోతల పథకం, ఎస్సారెస్పీ స్టేజి -2కు సంబంధించి భూసేకరణ, వివాదాలు 18,189 కోట్ల రూపాయల పెండింగ్ పనులు గురించి రేవంత్ చర్చించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా కృష్ణా జలాల అంశంపై కేంద్ర జలశక్తి మంత్రికి వివరించారు. దీనిపై ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా జలాలను ఏపీ అన్యాయంగా తరలించుకుపోతోందని, ఇదే విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం అనంతరం పేర్కొన్నారు. కృష్ణా నదీ జలాల వివాదంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందన్నారు.

## పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి: మంత్రి లోకేశ్




అమరావతి: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి ప్రహరీగోడల నిర్మాణానికి రూ. 3వేల కోట్లు అవసరం అవుతాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఉపాధి హామీ, మన బడి మన భవిష్యత్తు నిధుల కన్వర్జెన్స్ తో దశలవారీగా ప్రహరీగోడల నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీగోడల నిర్మాణం, నాడు-నేడు అక్రమాలు, అసంపూర్తిగా నిలచిపోయిన భవనాలు, కనీస మౌలిక సదుపాయాలు, డ్రగ్స్ నివారణపై శాసనసభ్యులు అదితి గజపతిరాజు (విజయనగరం), మిరియాల శిరీషకుమారి (రంపచోడవరం), బండారు శ్రావణి శ్రీ (శింగనమల), పల్లె సింధూర రెడ్డి (పుట్టపర్తి) అడిగిన ప్రశ్నకు శాసనసభలో మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. ఇటీవల మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో పాఠశాలల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, అవుట్ కమ్స్ పై స్టార్ రేటింగ్ ఇచ్చామని గుర్తు చేశారు. కనీస మౌలిక సదుపాయాలు లేని 1, 2 స్టార్ రేటింగ్ పాఠశాలల్లో లీక్ ప్రూఫ్ భవనాలు, బెంచీలు, టాయ్ లెట్లు, తాగునీరు వంటి కనీస మౌలిక సదుపాయాలపై దృష్టిపెట్టామన్నారు. ఇందులో భాగంగానే ఈరోజు శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం 117 జీఓతో నిరుపేద పిల్లలకు విద్యను దూరం చేసిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ప్రభుత్వ స్కూళ్లలో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారని మంత్రి మండిపడ్డారు. 117 జీఓకు ప్రత్యామ్నాయంపై ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చిస్తున్నట్లు తెలిపారు. నాడు-నేడులో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులకు సంబంధించి వివరాలు సేకరించి, వాటిని పూర్తిచేస్తామన్నారు. జీఓ 117 ప్రత్యామ్నయంపై చర్చించిన తర్వాత టీచర్ ట్రాన్స్ ఫర్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బిల్డ్ చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు పనులపై అనేక ఆరోపణలు వచ్చాయని, 117 జీఓ కారణంగా పనులు ప్రారంభించిన కొన్ని పాఠశాలలు మూతపడ్డాయని గుర్తు చేశారు. నాడు-నేడు అవకతవకలపై నివేదిక తెప్పించుకుని, సభ్యులతో చర్చించిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అవసరం ఉందన్నారు. ఇక్కడ ప్రత్యేక పథకం ద్వారా మౌలిక సదుపాయాలు పూర్తిచేస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. కేజీబీవీలకి సంబంధించి వంద శాతం ప్రహరీగోడలను ఈ సంవత్సరం డిసెంబర్ లోగా పూర్తి చేస్తామన్నారు. రాబోయే 3నెలల్లో సీసీ టీవీ, లైటింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వంతో పాటు సభ్యులంతా భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. పాఠశాలలకు స్టార్ రేటింగ్‌తో పాటు లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ లో సంస్కరణలు తెస్తున్నామన్నారు. సభ్యులు వారి నియోజకవర్గాల్లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద నిధులు సమీకరించుకొని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషిచేసి, స్టార్ రేటింగ్ మెరుగుపరచాలని తెలిపారు. అందరూ కలసికట్టుగా ప్రహరీగోడలు, బేసిక్ ఇన్ ఫ్రాకు చొరవ చూపాలని మంత్రి అన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వ స్కూళ్లలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి లోకేశ్ చెప్పారు. డ్రగ్స్ నివారణకు చేపడుతున్న చర్యలపై మంత్రి సమాధానమిస్తూ... డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గంజాయి కారణంగా ఒక తరం ఎలా నాశనమవుతుందో తెలియజెప్పి, విద్యార్థుల్లో చైతన్యం కలిగించేందుకు ప్రతి పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటిని రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కాలేజీల్లో ఏర్పాటు చేస్తామని తెలిపారు. పదోతరగతి, ఇంటర్ పరీక్షల తర్వాత ఈ క్లబ్బులను యాక్టివేట్ చేస్తామని మంత్రి లోకేశ్ వివరించారు.

# సామాజిక బాధ్యతగా అక్షరాస్యతకు కృషి



రెంటచింతల, మండల రిపోర్టర్ -(శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న నిరక్షరాస్యతను రూపుమాపేందుకు దళితుల్లో విద్య ద్వారా సామాజిక సమానత్వం, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కార్డ్స్ సంస్థ సామాజిక బాధ్యతగా గత 40 సంవత్సరాలుగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ అక్షరాస్యతకు కృషి చేస్తోందని సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్సీ కాలనీలో కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రవేశ దరఖాస్తులపై అవగాహన కార్యక్రమం జరిగింది. బాలబాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రవేశ మోడల్ పేపర్ ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. విద్య ద్వారా దళితుల జీవితాల్లో మార్పు వస్తుందని పేర్కొంటూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగంపరచుకోవాలని సూచించారు. ఎంట్రన్స్ పరీక్ష ఏప్రిల్ 4వ తేదీన ప్రభుత్వం నిర్వహిస్తున్నందున మోడల్ పేపర్ ను విద్యార్థులకు అందజేస్తున్నామని సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువుపై దృష్టి సారించి విద్యార్థులు సీటు సాధించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏసీవా వేల్పుల రవి,దోరడ్ల సుధాకరుడు తదితరులు పాల్గొన్నారు.

### శివరాత్రి ఉత్సవాలలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమైనది..

### ఆత్మీయ అభినందన సభలో ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ వెల్లడి..

### ఆలయ చైర్మన్ సన్మానించిన

### హిందూపురం డిఎస్పి మహేష్ లేపాక్షి మండల అధికారులు..



లేపాక్షి, మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ): లేపాక్షి దుర్గా వీరభద్ర పాపనేశ్వర స్వాముల శివరాత్రి బ్రహ్మరథోత్సవాలు విజయవంతం కావడానికి ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ చూపి సహాయ సహకారాలు అందించి ఉత్సవాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం దేవాలయంలోని నాట్యమండపంలో ప్రభుత్వ అధికారుల ఆత్మీయ అభినందన సభ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట దేవాలయంలో అధికారులు అందరితో కలిసి దుర్గా వీరభద్ర పాపనేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. ఆశీర్వాద





మండపంలో అధికారులకు ఆలయ అర్చకులు ఆశీర్వాదం చేశారు. అనంతరం చైర్మన్ శాఖల వారిగా పూలమాలలు సెలవులు తోపాటు బ్రహ్మోత్సవాల జ్ఞాపికను అందజేశారు. అనంతరం చైర్మన్ కు డిఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది శివరాత్రి ఉత్సవాలను తోపాటు దసరా ఉత్సవాలను దేవాలయంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని భవిష్యత్తులో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ప్రతి దేవాలయ కార్యక్రమానికి అధికారులు ఇదేవిధంగా సలహాలు సూచనలతో పాటు తమ బాధ్యతలను నిర్వహించాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన చైర్మన్ రమ నందన్ ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి సీఐ ఆంజనేయులు రూరల్ సీఐ జనార్ధన్ సిఐ కరీం ఎస్ఐ మునీర్ అహ్మద్ నరేంద్ర ఎంఈఓ నాగరాజు నాయక్ వ్యవసాయ అధికారి శ్రీలత డిప్యూటీ తాసిల్దార్ కుమార్ రెడ్డి స్వామి విద్యుత్ శాఖ ఇంజనీర్ వెంకటేశ్వర్లు ఎంపీడీవో నరసింహమూర్తి టూరిజం మేనేజర్ లక్ష్మణరావు కేంద్ర పురావస్తు శాఖ అధికారి రాము ఆ శాఖల సిబ్బంది దేవాదాయ శాఖ సిబ్బంది సహాయ సహకారాలు అందించిన రమా నందన్ మిత్ర మండలి సభ్యులు పేర్కొన్నారు.

## లేపాక్షి ఆలయ చైర్మన్ ను కరణం రామానంద్ స్వామి, మునిసిపల్ చైర్మన్ రమేష్ కుమార్ ను ఘనంగా సన్మానించిన వాల్మీకి కళ్యాణ సంఘం నాయకులు..



లేపాక్షి, మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ) లేపాక్షి ఆలయ చైర్మన్ రమానంద్ అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ డిఇ .రమేష్ కుమార్ లు ప్రత్యేకంగా లేపాక్షి శివరాత్రి ఉత్సవాలు ఎమ్మెల్యే బాలయ్య ఆదేశాల మేరకు ఉత్సవాలను విజయవంతం చేసినందుకు రమేష్ కుమార్ రమానంద స్వామిని అభినందించారు. ఇందులో ఈ సందర్భంగా ఇద్దరు ఇంటిలో సమావేశమయ్యారు. ఇందులో భాగంగానే వాల్మీకి కళ్యాణ మండపం నాయకుల రావడం అనంతరం అయితే ఇద్దరిని ఘనంగా సన్మానించడం జరిగింది. శివరాత్రి ఉత్సవాలు ఘనంగా సన్మానించినందుకు లేపాక్షి చైర్మన్ రమానంద్ ను మున్సిపల్ చైర్మన్ రమేష్ ప్రత్యేకంగా ఆయన సన్మానించారు. మా ఎమ్మెల్యే ప్రియతమ నాయకులు బాలయ్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించినందుకు నియోజకవర్గ ప్రజలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇక్కడ శివరాత్రి ఉత్సవాలకు తినిపించేందుకు వచ్చిన అందరికీ వచ్చిన సంతోష పరచడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే బాలయ్య ఆదేశాలతో ఇక్కడ పని చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.అదేవిధంగా ముఖ్యంగా వాల్మీకి సోదరులు వాల్మీకి సంఘం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### నా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు : ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్



శుభోదయం న్యూస్, బాపట్ల: నా పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా, సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ఆత్మీయ మిత్రులు, శ్రేయోభిలాషులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు , అభిమానులు అందరికి పేరు పేరున నా హృదయపూర్వక ధన్యవాదాలు. నాపై మీకున్న ఆప్యాయత, అనురాగాలు, ప్రేమాభిమానాలు ఎన్నటికీ మర్చిపోలేనివి, మీ అభిమానం ఎల్లప్పుడు ఇలానే ఉండాలని ఆకాంక్షిస్తూ – మీ తెన్నేటి కృష్ణ ప్రసాద్.

### సూర్యలంక రోడ్డులో పారిశుధ్యం పనితీరును పరిశీలించిన....

### బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి



బాపట్ల : (శుభోదయం న్యూస్) : బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు ఈ రోజు ఉదయం మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి పర్యటించారు.సూర్యలంక రోడ్డు నందు పారిశుద్యం యొక్క పనితీరును స్వయంగా క్షేత్రస్థాయిలో తిరిగి పర్యవేక్షించారు. ప్రధాన రోడ్లపై చెత్త నిల్వలు లేకుండా చూడాలని సచివాలయ పారిశుధ్య కార్యదర్శులను ఆదేశించారు. పారిశుధ్య%శీ% విషయంలో అలసత్వం వహించవద్దని సూచించారు.వార్డుల నందు డ్రైనేజీ పూడికలు చేపట్టాలన్నారు. దోమలు అధికంగా ఉన్నందున ఫాగ్గింగ్ తప్పక ప్రతి రోజు చేయాలనీ సూచించారు.అనంతరం అన్న క్యాంటీన్ ను పరిశీలించిన ఆయన క్యాంటీన్ లోపల మరియు బయట పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.సూర్యలంక రోడ్డు లోని ఆక్రమణలు గురించి పట్టణ ప్రణాళిక అధికారి వారితో మాట్లాడారు. ఆక్రమణ దారులను గుర్తించి ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.వారి వెంట పట్టణ ప్రణాళిక అధికారి యస్. మల్లిఖార్జున రావు , శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్. కరుణా ,పురపాలక సంఘ సిబ్బంది,సచివాలయ సిబ్బంది ఉన్నారు.

### మాల్ ప్రాక్టీస్ కి పాల్పడిన, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటాం

### పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్



శుభోదయం న్యూస్, బాపట్ల :ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరిగేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. మార్చి 3న సోమవారం చీరాల లోని ఎకెపి %డ% పికె జూనియర్ కళాశాల, వి.ఆర్.ఎస్ వై.ఆర్.ఎన్ కళాశాలలోని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షా కేంద్రాలను అడిషనల్ ఎస్పీ స్వయంగా సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పరీక్ష పూర్తయిన తరువాత సీల్ వేసిన సమాధాన పత్రాలను తగిన ఎస్కార్ట్ తో సంబంధిత కార్యాలయాలకు చేర్చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 36 పరీక్ష కేంద్రాలలో సోమవారం నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రతి ఒక్క పరీక్ష కేంద్రం వద్ద జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో వుందన్నారు. దగ్గరలో వున్న జిరాక్స్ షాప్ లు, ఇంటర్నెట్ సెంటర్ లను పరీక్షలు జరుగుతున్న సమయంలో మూసివేయాలని ఆదేశించామని తెలిపారు. పరీక్ష కేంద్రాలలోకి ప్రవేశించే ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ లు, స్మార్ట్, డిజిటల్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. చీరాలలో ఎకెపి %డ% పికె జూనియర్ కళాశాల, వి.ఆర్.ఎస్ %డ% వై.ఆర్.ఎన్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చెయ్యడం జరిగిందన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నామని అడిషనల్ ఎస్పీ తెలిపారు.

### ఆకలిగా ఉన్నవారికి అన్నదానం చేయడం నిజమైన దైవత్వం



శుభోదయం న్యూస్, బాపట్ల:నచ్చింది తింటున్న సంతోషం ఒకరి ది ఐతే తినడానికి ఏదో ఒకటీ దొరికింది అనే సంతోషం ఇంకొకరు ది.స్థాయి ని బట్టి రుచులు మరతాయి కానీ ఆకలి మారదు,ఆకలి విలువ తెలిసిన వాడు మానవత్వం మార్చిపోడు,హెూప్ అక్షయ హెల్పింగ్ హాండ్స్,ఎలాంటి కార్యక్రమాలు లో అయినా ఫుడ్ మిగిలిపోతే మాకు ఒక్క ఫోన్ చెయ్యండి మేము వస్తాము. కామిశెట్టి సాయిబాబు.

### పివి సునీల్ కుమార్ ని సస్పెండ్ చేయడం హేయమైన చర్య

### డాక్టర్ గుదే రాజారావు ఇన్చార్జి బహుజన సమాజ్ పార్టీ




(శుభోదయం న్యూస్) మార్చి 3 బాపట్ల పట్టణం : ఏప్రిల్ 2019లో భారత సుప్రీంకోర్టు విదేశాలకు వెళ్లే హక్కు వ్యక్తిగత స్వేచ్ఛలో ఒక ప్రాథమిక అంశం అని పునరుద్ఘాటించింది. ఐపీఎస్ అధికారి సతీష్ చంద్ర వర్మ కేసులో ఈ విషయాన్ని ప్రస్తావించింది ఆయనపై శాఖాపరమైన చర్యలు పెండింగ్లో ఉన్నప్పటికీ అంతర్జాతీయంగా ప్రయాణించడానికి మాత్రం అనుమతి లభించింది విదేశాలకు వెళ్లేందుకు తీసుకున్న సెలవులు ప్రభుత్వ వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయి వ్యక్తిగత వ్యయంతోనే అన్ని పర్యటనలూ జరిగాయి ఆయన ప్రభుత్వ నిధులతో ఏమీ విదేశీ పర్యటనలు చేయలేదు తన సొంత ఖర్చులతో విదేశీ పర్యటనలు చేస్తే ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏమిటి ఆయన విదేశాలకు వెళ్లిన ప్రతిసారీ ఫారిన్ లీవ్ తీసుకున్నారు లీవ్ మీద ఏ దేశాలకు ఏ ప్రదేశాలకు వెళ్లాలి అనేది ఆయన ఇష్టం దీనికి ప్రభుత్వానికి ఏమీ సంబంధం ఉండదు తెలుగు దేశం పార్టీ పాలన లో 2014 -2019 మధ్య ప్రభుత్వమే సునీల్ కుమార్ ను అధికార పర్యటన లపై ఇజ్రాయెల్ కొలంబియా పంపింది. సాధారణంగా యూరప్ యూఎస్ఏలకు ప్రయాణించే చాలా మంది ప్రయాణికులు మధ్యప్రాచ్య దేశాలలో తమ విమానాలను మార్చుకుంటారు. కనెక్టింగ్ ఫ్లైట్ల షెడ్యూల్ను బట్టి, వారు కొన్ని గంటలు, ఒక రోజు లేదా అంతకంటే ఎక్కువ సమయం వేచి ఉండవలసి ఉంటుంది. విదేశీ పర్యటనలో ఏ రోజునా ప్రభుత్వ నిబంధనలను ఆయన ఉల్లంఘించిన దాఖలాలు లేవు అలాంటప్పుడు ఆయనపై ఎలా చర్యలు తీసుకుంటారని బహుజన సమాజ్ పార్టీ డిమండ్ చేస్తుంది.

### ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి

### మహిళా ఉద్యోగులకు హెల్మెట్ లను అందించిన అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్



శుభోదయం న్యూస్, బాపట్ల :కొద్దిపాటి నిర్లక్షయమే రోడ్డు ప్రమాదాలలో తీరని లోటు మిగులుస్తుందని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ ప్రజలను హెచ్చరించారు. మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా డా.శిఖేంద్రనాథ్ ఫౌండేషన్ నిర్వాహకుల సహకారంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహించేందుకు ద్విచక్ర వాహనాల పై వచ్చే మహిళా సిబ్బందికి స్థానిక కార్యాలయంలో సోమవారం అడిషనల్ ఎస్పీ హెల్మెట్ లను అందజేసినారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎమ్.బి.బి.యస్ చదివి ఎమ్.డి పీజీ కోర్సుకు శిక్షణ తీసుకుంటూ రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ లేని కారణంగా మృత్యువాత పడిన ఘటనను తలచుకుంటే ఎంతో ఆవేదనగా ఉందన్నారు. రోడ్డు ప్రమాదం కారణంగా తమ కుటుంబంలో జరిగిన ఘోర ఘటన వేరొకరికి జరగకూడదు అనే ఉద్దేశంతో చంద్ర ప్రసాద్ – చంద్ర మాధవీ లత లు తమ కుమారుడి పేరుతొ డా.శిఖేంద్రనాథ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వీరి కుటుంబంలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనను దృష్టిలో ఉంచుకుని ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించవద్దని కొద్దిపాటి నిర్లక్ష్యమే రోడ్డు ప్రమాదాలలో తీరని లోటును మిగులుస్తుందన్నారు. రోడ్డు ప్రమాదం అనేది ఒకరితో పోదని వారి పై ఆధారపడిన కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందన్నారు. కొంతమంది హెల్మెట్ ఉన్న దానిని తలకు ధరించకుండా ద్విచక్ర వాహనానికి తగిలించి పోలీసులు కనపడినప్పుడు చలనాలు విధిస్తారనే భయంతో వారి ముందు హెల్మెట్ దరిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు స్వీయ క్రమశిక్షణ అలవర్చుకొని హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను దానిని ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుని ద్విచక్ర వాహనం పై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అడిషనల్ ఎస్పి సూచించారు. మార్చి 1వ తేది నుండి జిల్లాలో మహిళ సాధికారిక వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేస్తూ వచ్చి స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహించే మహిళ ఉద్యోగులకు డా.శిఖేంద్రనాథ్ ఫౌండేషన్ వారి సహకారంతో హెల్మెట్ల ను ప్రధానం చేయడం జరిగిందన్నారు. సమాజహితం కొరకు ముందుకు వచ్చి సమాజ సేవ చేసే వారికి పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటూ తోడ్పాటు అందిస్తుందని అడిషనల్ ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఫౌండేషన్ స్థాపకులు చంద్ర ప్రసాద్ – చంద్ర మాధవీ లత, డైరెక్టర్లు జితేంద్ర, భార్గవ, కొర్రపాటి చక్రధర్ ఇషాంత్, డెల్టా టుడే చీఫ్ ఎడిటర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### బీసీ చేతి వృత్తిదారులకు ఉచిత కరెంటు ఇవ్వండి

### బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్



శుభోదయం న్యూస్: బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీ చేతివృత్తిదారులకు ఉచిత కరెంటు ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, చేతి వృత్తి పనులు లేక చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయని, బీసీ కులవృత్తిదారులు పనిని బీసీ కులాలకు కేటాయించాలని, కార్పొరేటర్ చేతుల్లో ఉండే విధంగా చేయకూడదని అనేక మంది బీసీ కుల చేతివృత్తిదారులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయని, ఈ ప్రభుత్వాలు వారిని అర్థం చేసుకొని వారికి న్యాయం చేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు,

## దేవా రెడ్డి తిరుపతిరావు మూడవ వర్ధంతి సందర్భంగా అన్నదానం సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు సహాయం అందించాలి : మారెళ్ళ సుబ్బారావు



ఒంగోలు, శుభోదయం న్యూస్ : సమాజం సమతుల్యత కావాలంటే పేదలకు సహాయం అందించాలనీ, తద్వారా అభివృద్ధిలో వారు భాగస్వామ్యం ఉంటుందని మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. సాగర్ హెూటల్ అధినేత దేవా రెడ్డి తిరుపతిరావు మూడవ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు దేవా రెడ్డి శరత్ బాబు ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయంలో



వృద్ధులకు ఒకరోజు మూడు పూటలా పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించారు. శివం సంచార వాహనం ద్వారా ఒంగోలు నగరంలోని 300 మంది అనాథలకు యాచకులకు అన్నదానం నిర్వహించారు. . ఈ ఈ సేవ కార్యక్రమంలో శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి. సినీ నటులు దన్నారపు మస్తాన్రావు. డాక్టర్ గోదాసు నాగేశ్వరరావు సంజీవి .కొపోలు వెంకటేశ్వర్లు ప్రముఖులు పాల్గొని తిరుపతిరావు గారికి ఘనంగా నివాళులర్పించారు.

## దివ్యాంగుల జంటకు ఘనంగా వివాహం



ఒంగోలు, శుభోదయం న్యూస్ : సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ షహనాజ్ సర్దార్ భాష దంపతులు ఆధ్వర్యంలో ఒంగోలు కర్నూల్ రోడ్ లో ట్రస్టు కార్యాలయం నందు దివంగులైన వరుడు కన్నా శ్రీనివాసరావు వధువు మేకల దివ్య లకు క్రిస్టియన్ సంప్రదాయ ప్రకారం ఫాదర్ ఘనంగా వివాహం జరిపించారు. ఈ వివాహక కార్యక్రమంలో పాల్గొన్న మానవతా సేవా సంస్థ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ సూర్య ట్రస్టులో గత ఆరు సంవత్సరాలుగా ఉంటున్న గాయకుడు శ్రీనివాసరావు గుడ్ న్యూస్ మినిస్ట్రీ అందుల పాఠశాల నందు ఉన్న మేకల దివ్య కు ఈరోజు ట్రస్ట్ ఆధ్వర్యంలో వివాహం జరిపించారు వీరు పుట్టు గుడ్డి ఇద్దరు డిగ్రీ చదువు చదివారు శ్రీనివాసరావు గాయకుడుగా బాగా రాణిస్తున్నాడు దివ్య జిడిసిసి సొసైటీ బ్యాంక్ నందుఉద్యోగం చేస్తుంది. వారు ఇరువురికి అన్నీ తామై ట్రస్టు వారు మానవత్వంతో ఘనంగా వివాహం జరిపించి వారిని ఒక ఇంటి వారుగా చేయడం అభినందనీయం అని అన్నారు. వధూవరులను పెద్దలు సినీ నటులు బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షుల సినీ నటులు దన్నారపు మస్తాన్రావు షాబానా భాను. వాసవి క్లబ్ నాయకులు నేరెళ్ల శ్రీనివాసరావు. జనసేన శ్రీనివాస రావు తోపాటు ట్రస్టులోని దివ్యాంగులు పాల్గొని వధువులను ఆశీర్వదించారు అనంతరం విందుభోజనం ఏర్పాటు చేశారు.

## ఆలయ నిర్మాణానికి భారీ విరాళం అందించిన హిందూపురం మాజీ మున్సిపల్ చైర్మన్ :- రావిల్ల లక్ష్మి నాగరాజు.



లేపాక్షి, మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ )హిందూపురం నియోజకవర్గం శాసనసభ్యులు పద్మ భూషణ్ అవార్డు గ్రహీత శ్రీ నందమూరి బాలకృష్ణ గారు ఆశీస్సులతో లేపాక్షి మండలం కంచి సముద్రం గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంఅభివృద్ధి కోరకు హిందూపురంమాజీమునిసిపల్ చైర్మన్ రావిల్లి లక్ష్మీనాగరాజు అక్షరాల ఐదు లక్షల రూపాయలను శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు ఇవ్వడం జరిగింది ఇంతే కాకుండా ఇంక సహాయ సహకారాలు అందిస్తానని మాట ఇవ్వడం జరింగింది,ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఈడిగ చంద్రశేఖర్ గౌడ్, దేవాలయం కమిటీ సభ్యులు రామకృష్ణ, హరినాథ్,శివప్ప,రమేష్, రాజేష్,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు




(శుభోదయం న్యూస్) కావలి: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సోమవారం కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుండి సిడిపిఓ సౌజన్య ఆధ్వర్యంలో స్థానిక గురుకుల పాఠశాల బాలికలతో క్యాండిల్ ర్యాలీనిర్వహించారు. బాల్యవివాహాలరద్దు, భ్రూణహత్యలు బాలికలవ్యక్తిగతపరిశు



భ్రతపైవారికిఅవగాహనకలిగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోమహిళలు, బాలికలపై జరుగుతున్న అణచివేతధోరణిని అరికట్టాలంటేబాలికలకుచట్టాలపైఅవగాహన చిన్నటనంనుండే చదువులపట్లఆసక్తిఅవసరంఅన్నారు.పైకార్యక్రమంలోఐ సి డి ఎస్ సూపర్వైజర్లు, గురుకులపాఠశాలప్రిన్సిపాల్,సిబ్బంది,పాఠశాల విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపించిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

- రైతుల వ్యవసాయ విద్యుత్ సమస్యలు, ఫ్లోరైడ్ మీద అసెంబ్లీలో లేవనెత్తిన ఎమ్మెల్యే

కనిగిరి నియోజకవర్గంలో హౌస్ కనెక్షన్స్ 1 లక్ష వరకు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్ వేలు వరకు ఉన్నాయి.




కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గంలో ఎంతో కాలంగా అగ్రికల్చరల్ పైడ్ పెండింగ్ 329 మంది రైతులు ఉన్నారు. ప్రకాశం జిల్లాలో సుమారు 4000 మంది వరకు ఉన్నారు.వీరంతా వ్యవసాయ విద్యుత్ కనేనెక్షన్ కొరకు ఎదురు చూస్తున్నారు.ఇక్కడ నీటి సమస్య ఎక్కువ..వర్షాభావ పరిస్థితులు ఎక్కువ...దీంతో రైతులు బోర్లుపైనే ఆధారం.విద్యుత్ కనెక్షన్ కోసం నగదు చెల్లించినా అధికారులు కనెక్షన్లు ఇవ్వడం లేదు. రైతులకు వ్యవసాయ కనెక్షన్లు ఇవ్వడం లేదు కానీ అక్రమ వెంచర్లుకు మాత్రం విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారు.రైతుల పొలాల్లో ట్రాన్స్ఫార్మర్స్ కాపర్ తీగ దొంగతనాలు జరిగితే...పోలీసు కేసుల నిర్లక్ష్యం వలన కూడా ట్రాన్స్ఫార్మర్స్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సమస్యపై చొరవ చూపాలని కోరారు.ప్రకాశం జిల్లా వెనుకబడిన క్షామ పీడిత ప్రాంతం... త్రాగు నీరు, సాగు నీటి సమస్య ఎక్కువ.కనిగిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ ఎక్కువ. ఇక్కడ ఆర్వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు మరియు రాయితీ ఇవ్వాలని కోరారు.

## భైరవకోనలో అరుదైన జంతువు కణితి మృతి




కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్) : ప్రకాశం జిల్లా సి.ఎస్.పురం మండలం భైరవ కొనలో అరుదైన జాతికి సంబంధించి కణితి మృతి చెందినది.అంబవరం సెక్షన్ పరిధిలో వున్న భైరవకోన క్షేత్రం లోని జలపాతం లో ప్రమాదవశాత్తు కొండపై నుండి జారి పడి కణితి మృతి చెందింది.. కణితి మృతి ని కనుగొన్న అంబవరం సెక్షన్ సిబ్బంది వెంటనే అటవీ ఉన్నాతాది కారులకు తెలియబరచినారు. వారి ఆదేశాలమేరకు కణితి కి పంచానామా నిర్వహించి మండల పశు వైద్యధికారి షేక్.మునిర్ మరియు సిబ్బంది రాజేష్,ఆదినారాయణ చే పోస్ట్ మార్టెమ్ నిర్వహించి పంచనామా దారుల సమక్షం లో ఖననం చేయడం అయినది.ఈ కార్యక్రమంలో అంబవరం ఎఫ్.ఎస్. వో ఎస్.ఏ అలీమ్, ఎఫ్. బి.వో బ్రహ్మంతుమ్మల ఉమా మహేశ్వర రెడ్డి కనిగిరి అటవీ క్షేత్రాధికారి వారి ఆధ్వర్యంలో జరిగినది

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలు, ఆరోగ్య సమస్యలపై అవగాహన



మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్, వేల్పుల చిన్న గురవయ్య ( శుభోదయం న్యూస్): ప్రతి విద్యార్థి ఇష్టంతో మరియు ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటూ చదివితే అద్భుతమైన విజయాలను సాధించవచ్చు అని సీనియర్ డాక్టర్ మరియు రోటరీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య తెలిపారు. ఈరోజు ప్రభుత్వ ఆడపిల్లల హరిజన గిరిజన ఆశ్రమ పాఠశాల, ఎత్తిపోతల ఇందు పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో పరీక్షలు రాసే విధానంపై మోటివేషన్ మరియు



ఆరోగ్య సమస్యలపై అవగాహన అనే అంశంపై ప్రత్యేక తరగతులను నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ క్లబ్ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి, సెక్రెటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి గార్లు మాట్లాడుతూ పరీక్షలు అంటే భయపడకుండా, ఒక మంచి ప్రణాళికతో, సమయ అనుకూలంగా మరల్చుకుని చదువుకోవడం ద్వారా పరీక్షలలో మంచి ఫలితాలను పొంది , మంచి భవిష్యత్తును సాధించాలని ఆకాంక్షించారు. పదవ తరగతి పరీక్షలు జీవితానికి తొలిమెట్టని, అద్భుతమైన ఫలితాలను పొందడం ద్వారా పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, చదువుతున్న పాఠశాలకు కూడా మంచి ఖ్యాతిని ఇవ్వాలని ప్రోగ్రాం కన్వీనర్ పఠాన్ నాగూర్ వలి, సత్య ప్రసాద్, కూరపాటి శివ గార్లు కోరారు. విద్యార్థినులకు పరీక్షా సామాగ్రిని అందించటం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని దుర్గా భవాని, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్లోబల్ వ్యూ స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి...!!!




విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్.(శుభోదయం న్యూస్):గ్లోబల్ వ్యూ స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ డే దినోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్ పి, చంద్రమోహన్, ప్రిన్సిపల్ ఈ, సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు పి వెంకటరమణ ఈ, కార్యక్రమానికి హాజరై



విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టను సందర్శించి ఆయన అభినందించారు. ఎల్,కే,జీ, నుండి పదవ తరగతి వరకు సుమారు 200 ప్రాజెక్ట్ పైగా విద్యార్థులు తయారుచేసి ఈ జాతీయ సైన్స్ డే ప్రదర్శన విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటినుండే సైన్స్ పై పరిజ్ఞానాన్ని పెంచుకొని భవిష్యత్తులో సైన్స్ శాస్త్రవేత్తలుగా, విద్యావంతులుగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల తల్లిదండ్రులుతో పాటు, పాఠశాల సిబ్బంది, ప్రజలు పాల్గొనడం జరిగినది.

## అనారోగ్యంతో బాధపడుతున్న విలేఖరికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన....

ఏపీయూడబ్ల్యూజే

మాచర్ల నియోజకవర్గం అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామూర్తి



మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్, వేల్పుల చిన్న గురవయ్య (శుభోదయం న్యూస్): ఏపీయూడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గం అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామ మూర్తి ఆధ్వర్యంలో పిబిఆర్ న్యూస్ రిపోర్టర్ పేరు పోగు బాబురావుకు ఆరోగ్యం సరిగ్గా లేని కారణంగా ఆర్థిక సహాయాన్ని అందజేసారు ఈ కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి కమిటీ సభ్యులతో కలిసి రిపోర్టర్ బాబురావు స్వగృహానికి వెళ్లి పరామర్శించి కాయలు మరియు ధన సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాగులూరి రాంబాబు, ఖాను శ్రీను, రాజా తదితరులు పాల్గొని తమకు భరోసానిస్తూ భవిష్యత్తులో అండగా ఉంటామని మరికొంత ధన సహాయాన్ని కూడా త్వరలో అందజేస్తామని అధ్యక్షులు మూర్తి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ చాలా ఆనందదాయకంగా ఉంది నన్ను గుర్తుపెట్టుకుని ఇంటికి వచ్చి మరి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినందుకు ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు శ్రీరామ్ మూర్తికి, కమిటీ సభ్యులకు సంతోషాన్ని వ్యక్త పరుస్తూ కృతజ్ఞతలు తెలియపరిచారు.

## పవిత్ర రంజాన్ మాసం పకీర్ పాలెం ముస్లిం సోదరుల ఉపవాస భోజనం



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని, పకీర్ పాలెం గ్రామంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు అనంతరం ఇఫ్తార్ భోజనం నిర్వహించారు.ఉపవాస దినచర్యలో భాగంగా ఉదయం నుంచి ఉపవాసాన్ని పాటించిన భక్తులు, సాయంత్రం మగ్రిబ్ నమాజ్ అనంతరం ట్రెడిషనల్ ఇఫ్తార్ భోజనంతో ఉపవాసాన్ని ముగించారు. ఈ సందర్భంగా పకీర్ పాలెం మస్జిద్ ప్రాంగణంలో ముస్లిం సోదరులు సామూహికంగా భోజనం చేయడం జరిగింది.ఈ పవిత్ర మాసంలో సహనం, దయ, సేవా భావం, మరియు ఐక్యతను పెంపొందించుకోవాలని మత పెద్దలు సూచించారు. సామూహిక ప్రార్థనలు, ఉపవాస దీక్షలు, ధార్మిక సేవా కార్యక్రమాలతో రంజాన్ వేడుకలు ప్రత్యేకంగా సాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం భక్తులు, స్థానిక పెద్దలు, యువకులు పాల్గొని రంజాన్ పవిత్రతను పాటించారు.

## సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




కందుకూరు అర్బ్ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):ఉలవపాడు సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ హై స్కూల్ నందు వైజ్ఞానిక ప్రదర్శన నేషనల్ సైన్స్ డే" నిర్వహించారు. ఈ సందర్భంగా ఉలవపాడు సబ్ ఇన్స్పెక్టర్ అంకమ్మ , సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ వర్గీస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ అంకమ్మ మాట్లాడుతూ మనం ఈ సైన్స్ డే జరుపుకొనుటకు కారణం సర్ సి.వి.రామన్ "రామన్ ఎఫెక్ట్" కనుగొన్న సందర్భంగా ఈరోజును ఇంత ఘనంగా నిర్వహించుకుంటున్నాము. ప్రతి విద్యార్థి తన అనుకున్న రంగంలో రాణించుటకు విషయపరిజ్ఞానం చాలా అవసరం, ఆలస్యమైనప్పటికీ ఆగి ఆ విషయం గురించి కూలంకుశంగా తెలుసుకోవడం అవసరమని చెప్పారు. మన నిత్య జీవితంలో సైన్స్ ప్రముఖ పాత్ర వహిస్తుంది, కనుక ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతి విద్యార్థి పాల్గొనడం ద్వారా రాబోయే కాలంలో సైన్స్ మరింతగా అభివృద్ధి చెందుటకు దోహదం చేస్తుందని ఆయన తెలియజేశారు . సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ కె.వి వర్గీస్ మాట్లాడుతూ భారత్ గడ్డపైనే చదువుకుని, తలమానికమ్మైన పరిశోధనలు జరిపి సైన్స్‌లో దేశ శక్తిసామర్ధ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి సి .వి .రామన్ విద్యార్థులు అందరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని దేశం కోసం మేధావులుగా మారాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ కె.వి. క్షిణా, కరెస్పాండెంట్ కె.వి. వర్గీస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): ఇటీవల సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు రాజ్యంగా విరుద్ధమని కనిగిరి వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.వైయస్ఆర్‌సీపీ వారికి పనులు చేయనంటూ చంద్రబాబు చేసిన దిగజారుడు వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలకు సంక్షేమ, అభివృద్ధికార్యక్రమాలు అంద నివ్వాకూడదు అని ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు చేసిన వ్యాఖ్యలురాజ్యాంగ విరుద్ధం అన్నారు. చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రి హా లేక తెలుగుదేశం పార్టీ వారికే ముఖ్యమంత్రి గా ఉన్నారా అని ప్రశ్నించారు. సీఎంగా పదవీ స్వీకారం సందర్భంగా రాష్ట ప్రజలను సమ దృష్టి తో చూస్తాను,రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన విషయాన్ని చంద్రబాబు మరిచిపోయారా అని నిలదీశారు. చంద్రబాబు విజన్‌ఉన్న నాయకుడు కాదు,విషం చిమ్మే నాయకుడు అంటూ దద్దాల మండిపడ్డారు.ఆయన నిజ స్వరూపం జీడీ నెల్లూరు కార్యకర్తలసమావేశం సాక్షిగా బయట పడింది అన్నారు.గతఐదేళ్ల వైఎస్ఆర్సీపీ పాలనలో వైయస్ జగన్‌ముఖ్యమంత్రిగా రాష్ట ప్రజలకు కులం, మతం,ప్రాంతం, చూడకుండా రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ,అభివృద్ధి పథకాలు అందించారని దద్దాల నారాయణ గుర్తు చేశారు.

## : ఆర్యవైశ్యుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు కొలిపర్తి మారుతి కుమార్,

ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): రాష్ట్ర బడ్జెట్లో ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ కి 515.95 కోట్లు కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ కి ధన్యవాదాలు తెలిపిన ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కొలిపర్తి మారుతి కుమార్. ఈ సందర్భంగా కొలిపర్తి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య కుటుంబాలు పార్టీలకతీతంగా అండగా నిలవడం ఖాయమని ఆయన అన్నారు.

# తెలంగాణ రాష్ట్రం లోని 5వ శక్తి పీఠం, జోగుళాంబ దేవి దర్శనం చేసుకున్న కాంగ్రెస్ బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నచ్చు బాలకృష్ణ యాదవ్..




ఉమ్మడి,అంతపురం జిల్లా బ్యూరో" నరేంద్ర" (శుభోదయం న్యూస్ ): జోగుళాంబ ఆలయం భారతదేశంలోని తెలంగాణలోని అలంపురంలో ఉన్న శక్తి రూపమైన జోగుళాంబ దేవికి అంకితం చేయబడిన హిందూ దేవాలయం,ఈ ఆలయం మహా శక్తి పీఠాలలో ఒకటి , ఇది శక్తి మతంలో అత్యంత ముఖ్యమైన పుణ్యక్షేత్రాలు మరియు తీర్థయాత్ర గమ్యస్థానాలుగా పరిగణించబడే పద్దెనిమిది (అష్టాదశ ) దేవాలయాల సమూహం. అలంపూర్ తుంగభద్ర నది ఒడ్డున కృష్ణ నదితో సంగమించే ప్రదేశానికి సమీపంలో ఉంది . జోగుళాంబ ఆలయం నవబ్రహ్మ దేవాలయాల సముదాయంలోనే ఉంది. ఇది క్రీస్తుశకం ఏడవ మరియు ఎనిమిదవ శతాబ్దాల మధ్య నిర్మించబడిన తొమ్మిది శివాలయాల సమూహం .జోగుళాంబ ఆలయంలోని ప్రధాన దేవతలు జోగుళాంబ మరియు శివుని రూపమైన బాలబ్రహ్మేశ్వర ఈ ఆలయంలో జోగుళాంబ దేవత తలపై తేలు, కప్ప మరియు బల్లితో శవం మీద కూర్చుని కనిపిస్తుంది. జోగుళాంబ అనే పదం యోగుల తల్లి అనే అర్థం వచ్చే తెలుగు పదం యోగుల అమ్మ నుండి ఉద్భవించిందని చెబుతారు.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు మంగళవారం వైభవంగా కళ్యాణ మహోత్సవం



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) వర్గల్ మండల కేంద్రంలో సోమవారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి గౌడ సంఘం ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, హెూమాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు జరగనుండగా, ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కాగా ఆలయం వద్ద శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం, మహిళల బోనాల సమర్పణ, వన భోజనం తదితర కార్యక్రమాలు జరగనున్నట్లు క్షేత్ర నిర్వాహకులు, మాజీ జెడ్పిటిసి తాళ్ల సుధారాణి ప్రభుదాస్ గౌడ్ పేర్కొన్నారు. కాగా మొదటి రోజు జరిగిన ఉత్సవ అంకురార్పణ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మక్తాల యాదగిరి గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ గజ్వేల్ ప్రవీణ్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు కొండల్ గౌడ్, సంఘం నేతలు జహంగీర్ గౌడ్, మహేందర్ గౌడ్, బిక్షపతి గౌడ్, సురేష్ గౌడ్, కిష్టయ్య గౌడ్, ఎల్లేందర్ గౌడ్, పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ దూరవిద్య అడ్మిషన్లకు చివరి తేదీ ఈనెల 25 దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య బి.సురేష్ లాల్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి,(శుభోదయం న్యూస్) కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం అందిస్తున్న డిగ్రీ, పీజీ , డిప్లమాకోర్సులు ,లైబ్రరీ సైన్స్,మాస్టర్ ఆఫ్ జెర్నలిజం. హెచ్ఆర్ఎం. సైకాలజీ,డిప్లమా ఇన్ కంప్యూటర్స్, యోగ, యోగ,పీజీలో సైన్స్ కోర్సులు. మార్చి 25 వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య డైరెక్టర్ బి.సురేష్ లాల్ ఒక ప్రకటనలు తెలిపారు డిగ్రీ పీజీ అడ్మిషన్లు .ఆఫ్లైన్లో, ఆన్లైన్లో కూడా అవకాశం కలదని తెలిపారు. గోదావరిఖనిలోని సింగరేణి ఉద్యోగస్తులకు,ఎన్టిపిసి, ఆర్ ఎఫ్ సి ఎల్, ఉద్యోగులకు మంచి అవకాశం కలదని పేర్కొన్నారు. మిగతా వివరాలకు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 8341385000. సంప్రదించగలరని తెలిపారు. అలాగే మంచిర్యాల,లక్షేట్ పేట్,శ్రీరాంపూర్,మందమర్రి,పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని వారికి కూడా సువర్ణ అవకాశమని తెలిపారు.

# పవిత్రమైన రంజాన్ మాసంలో రామగుండం నియోజకవర్గంలోని మసీదుల వద్ద ముస్లిం సోదరులకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.

## ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ డిమాండ్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు ప్రత్యేక పార్థనలు చేసుకునేందుకు వీలుగా మసీదుల వద్ద ఈనెల 2 నుంచి 30వ తేదీ వరకు సంబంధించిన అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఉపాధ్యక్షులు కోమ్మ చందు యాదవ్,రేణికుంట్ల నరేంద్ర గార్లు అధికారులను ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రెవెన్యూపోలీస్, విద్యుత్,మున్సిపల్, వైద్యఆరోగ్యం,పంచాయతీరా జ్, గ్రామీణాభివృద్ధి, అగ్నిమాపక శాఖలఅధికారులు మసీదుల వద్ద పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని, తెల్లవారుజామునే ముస్లిం సోదరులు మసీదులకు వెళ్లి నమాజ్ చేస్తారని, వారికి ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని, తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఆటంకం రానీయొద్దని పెద్ద, చారిత్రక మసీదుల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని, ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు.అదే విధంగా అగ్నిమాపక అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రార్థనలు ఆచరించే ఉపాధ్యాయులు, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, మరియు ఇతర ఉద్యోగులు గంట ముందే కార్యాలయాల నుంచి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలన్నారు.యుద్ధ ప్రాతిపాదికన అధికారులు సిబ్బందితో ఒక కమిటీ ఏర్పాటు చేసి ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార బృందం నిరంతరం పర్యవేక్షించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన డిమాండ్ చేశారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్ ):మార్చి 3 : బీసీ విద్యార్థి సంఘం,టీజేఎస్ ఆధ్వర్యంలో నోడల్ అధికారి షేఖ్ సలాం కి వినతిపత్రం అందజేసిన బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని,విద్యార్థిని విద్యార్థులకు తగిన మౌళిక వసతులు కల్పించాలని అన్నారు.పరీక్ష కేంద్రంలో వేసవి కాలం దృష్ట్యా మంచి నీళ్ల సౌకర్యం కల్పించి అదే విధంగా ప్రతీ తరగతి గదిలో ఫ్యాన్స్ ఉండే విధంగా చూడాలన్నారు.పరీక్ష సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులతో మాట్లాడాలని,పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవంతరాలు జరగకుండా మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధికి సహకరించాలి రైతులను కోరిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



తెలంగాణ స్టేట్ బ్యూరో కే రామారావు (శుభోదయం న్యూస్): సోమవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎంఎల్ఏ నివాసంలో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణంలో భాగంగా భూమిని కోల్పోయిన గాడే పల్లి మరియు గుంటూరు పల్లి రైతుల తో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సర్వేకు సహకరించాలని,భూసేకరణలో భాగంగా భూమి కోల్పోతున్న రైతులకు అందించే పరిహారాన్ని ఇప్పిస్తామని రైతులకు చెప్పారు. రైతులు ప్రభుత్వానికి సహకరించి భూసేకరణలో ఎటువంటి ఇబ్బందులు కలుగజేయకుండా అధికారులకు ప్రభుత్వానికి సహకరించి ఎయిర్పోర్ట్ నిర్మాణానికి తమవంతుగా రైతులు సహకరించాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంతో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణ భూసేకరణ 10 సంవత్సరాలు వెనక్కి వెళ్లడం జరిగిందని అన్నారు.

# ధీర వనిత పెట్రి శ్రియ నారాయణ




తెలంగాణ స్టేట్ బ్యూరో కె రామారావు (శుభోదయం న్యూస్) : ఆశ్రయం ఇచ్చి ఆదరించాల్సిన భర్త బహిష్కరించడంతో ఆమె ఇద్దరు చిన్న పిల్లల్ని తీసుకొని కన్నీళ్లమయమైన జీవితాన్ని కడతేర్చుకుందామని కడలి వైపు నడక సాగించింది..అలా సముద్రతీరంలో నడుస్తూ ఉండగా అక్కడ పల్లీలు బఠాణీలు అమ్ముతున్న వారిని చూసింది. ' చదువు సంధ్యల్లేని ఈ అమాయకులు కాయకష్టం చేసుకొని జీవించగలుగుతున్నప్పుడు నేను మాత్రం వారిలా ఎందుకు జీవితాన్ని సాగించలేను!' అన్న ఒక్క ఆలోచన ఆమెలో ఆశాదీపం వెలిగించింది. అప్పటి నుండి తీరంలో బఠాణీలు పల్లీలు అమ్ముతూ కొత్త జీవితం మొదలెట్టింది. మొదటిరోజు సంపాదన కేవలం 50 పైసలు మాత్రమే. కానీ ఓర్పుతో పట్టుదలతో విశ్వాసంతో అమ్మడం ఆపలేదు. మొదట్లో ఐదు,ఏభై,కొన్ని నెలల తర్వాత ఆదాయం నూరు రూపాయలకు చేరింది.కొన్నాళ్ళకు సూక్ష్మ ఋణాలను తీసుకుని టీ కొట్టు ప్రారంభించే స్థితికి చేరింది. మరి కొన్ని సంవత్సరాలకు ఒక హెూటల్ ప్రారంభించింది. నాణ్యతకు ప్రాధాన్యత నిచ్చి వ్యాపారం సాగించడం వల్ల కొద్ది కాలంలోనే వ్యాపారం పుంజుకొని చెన్నై నగరంలో అనేక ప్రాంతాల్లో హెూటల్ బ్రాంచ్ లు నెలకొల్పగలిగింది. ప్రస్తుతం " %ఋఖఅఎవవజుఋ జష్ఠుఋఅ ాట =వర్ఋబత్ఋత్ం% " అనే సంస్థకు అధిపతిగా ఆమె సంపాదన నెలకు అక్షరాల రు.50 లక్షలు. 1982లో కేవలం 50పైసలతో మొదలుపెట్టి ఆదాయాన్ని నేడు రు.50లక్షలకు చేర్చిన ఆమె విషాదగాథకు ప్రత్యక్ష సాక్షి 'చెన్నై మెరీనాబీచ్'. 2010 సంవత్సరంలో అత్యుత్తమ వ్యాపారవేత్త పురస్కారం పొందిన ఆ ధీర వనిత పేరు " పెట్రి శ్రియ నారాయణ్ తినడానికి తిండిలేని నిర్భాగ్యస్థితి నుండి చనిపోవడానికి కూడా సిద్ధమయిపోయిన స్థితి నుండి నేడు కొన్ని వేలమందికి ఉపాధిని కల్పించిన ఇటువంటి వ్యక్తుల జీవితగాథలే కదా మనకు స్ఫూర్తి.

# సద్గుణాలే 'సక్సెస్'కు రాచబాటలు - డా: బుర్ర మధుసూదన్ రెడ్డిరీటైర్డ్ ప్రిన్సిపాల్, కవి, రచయిత, కాలమిస్ట్




తెలంగాణ స్టేట్ బ్యూరో కె రామారావు, (శుభోదయం న్యూస్): ప్రతి వ్యక్తి తన జీవితంలో ఎదిగి 'సక్సెస్' శిఖరానికి చేరడానికి నిచ్చెన మెట్లుగా మన సద్గుణ సంపదలు దోహదపడతాయని విశ్రాంత ప్రిన్సిపాల్, కవి, పాఠ్య పుస్తక రచయిత, కాలమిస్ట్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. జెడ్. పి.హెచ్.ఎస్. ఉన్నత పాఠశాల, చిర్లవంచ లో గోల్డెన్ శాతవాహన లయన్స్ క్లబ్ సౌజన్యంతో నిర్వహించిన పరీక్షల అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగాగుర్రం మధుసూధనరెడ్డి హాజరై మాట్లాడుతూ మన ఉన్నత వ్యక్తిత్వమే మన ఎదుగుదలకు ఇంధనంగా వినియోగపడుతూ అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుని ఆ దిశగా కృషి చేసిన వారికి అద్భుతమైన ఫలితాలు లభిస్తాయని అన్నారు. చెడు అలవాట్లు మన భవిష్యత్తును నాశనం చేస్తాయని, మంచి అలవాట్లతో ఉత్తమ వ్యక్తులుగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఎదగడానికి పేదరికం అడ్డుకాదని, పేదలకే ఎదగాలనే కసి ఉంటుందని, ఆ



కసిని కృషిగా మార్చుకొని ఆదర్శంగా నిలవాలని కోరారు ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మల్లేశం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో లయన్స్ క్లబ్ అఫ్, కరీంనగర్ గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు శ్రీ మనువాడ శంకర్, ఏ.వి.ఎస్.రాజులు మాట్లాడుతూ విద్యార్థులకు దిశ నిర్దేశనం చేశారు. రానున్న పరీక్షల్లో ఆత్మవిశ్వాసంతో పాల్గొని ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం, విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా తన రాసిన పుస్తకాలను పాఠశాల ప్రిన్సిపాల్, సభాధ్యక్షుడు మల్లేశం చేతుల మీదుగా గ్రంథాలయానికి అందజేశారు.ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం ఇచ్చిన రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్

## రామగుండం నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీహర్ష




రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న వారు చెల్లించాల్సిన రుసుం మొత్తంలో 25 శాతం రాయితీ కల్పిస్తూ జి ఓ ఎం ఎస్ నెం. 28 ఎం ఎ యు డి తేదీ: 20.02.2025 ద్వారా ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ,జిల్లా కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ,కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. మరిన్ని వివరాలకు నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో స్వయంగా లేదా ఫోన్ నెం 630 2973409, 9182309215,9398130997లలో సంప్రదించాలని కోరారు.

# ఆటో కన్సల్టెన్సీ గూడ్స్ అండ్ ఓనర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారిగా బాషిపాక సదయ్య ఎన్నిక



శుభోదయం న్యూస్ సంగెం :ఉమ్మడి వరంగల్ జిల్లా ఆటో కన్సల్టెన్సీ గూడ్స్ అండ్ ఓనర్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలను ఓటింగ్ పద్ధతిలో నిర్వహించగా సంగెం మండలంలోని గవిచర్ల గ్రామానికి చెందిన భాషిపాక సదయ్య ను ఉమ్మడి వరంగల్ జిల్లా ఆటో కన్సల్టెన్సీ జిల్లా కోశాధికారిగా భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. అలాగే ఆటో కన్సల్టెన్సీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులుగా పుప్పాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పేర్ల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి గా బండ శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కోశాధికారి సదయ్య మాట్లాడుతూ ఆటో కన్సల్టెన్సీ సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల వద్ద వృద్ధుల అవస్థలు



శుభోదయం న్యూస్, వెంకటాపురం మండలం: ఎస్బిఐ బ్యాంకు దగ్గర నెలకొచ్చి 2000 రూపాయలు తీసుకోవటానికి పుస్తకం పట్టుకొని వస్తే వాళ్లకి రాసే వాళ్ళు లేక ముసలోళ్ళ పెన్షన్ తీసుకోవడానికి ఎస్బిఐ బ్యాంకు దగ్గరకు వస్తే రాసే వాళ్ళు లేక నాన్న బందులు పడుతున్నారు. అలాగే బ్యాంకు దగ్గరకు వస్తే దిక్కు మొక్కు లేక ఎవరిని పడితే ముసలి వాళ్లు ఆడుకుంటున్నారు. రాయండి సార్ వారిని తొందరగా ఆలోచించి ఎస్బిఐ బ్యాంకులో ఉన్న బుచ్చయ్య మేనేజర్ దీనిని పరిష్కరించి తొందరగా వెంకటాపురం మండలం ఎస్బిఐ బ్యాంకు దగ్గర రాయటానికి అటెండర్ ని పెట్టుకోవలని కోరుకుంటు ఎందుకంటే ఇ మార్చి ఏప్రిల్ ఏడాది ఎండలు బాగా విపరీతంగా ఉంటాయ్ కాబట్టి ముసలి వాళ్ళని ఉద్దేశించి అమౌంట్ తీసుకోవడానికి బ్యాంకు దగ్గర వస్తే వాళ్లని తొందరగా పరిష్కరించి పంపిం చాలని కోరుకుంటున్నారు.

# నేటి తో ప్రారంభంకానున్న తెలంగాణ తిరుమల దశమ వార్షికోత్సవాలు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : కామారెడ్డి జిల్లా బీర్కూరు శివారులో ఎత్తైన కొండలపై కొలువైన శ్రీవారి ఆలయం తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన ఆలయ దశమి వార్షికోత్సవాలు మార్చి 4 వ తేది నుండి 9వ తేది వరకు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. చిన్న జీయర్ స్వామి, దేవనాథ జీయర్ స్వామి గార్ల ప్రత్యేక పర్యవేక్షణలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. 4న అంకురార్పణ, 5న ధ్వజరోహణం, శేషవాహన సేవ, 6న హంసవాహన సేవ, ఎదుర్కోలు మహోత్సవం, 7న శ్రీవారి కల్యాణ మహోత్సవం, 8న సూర్యప్రభ వాహన సేవ, 9న శ్రీవారి చక్రస్నానం ఉంటుందని తెలిపారు.

# బీర్కూర్ అంగన్వాడీ లో త్రాగునీటి కష్టాలు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రం లో గత ప్రభుత్వ హయం లో ఒక్కొక్క భవనానికి 9 లక్షల అంచనా వ్యయం తో నిర్మించిన 3 అంగన్వాడీ కేంద్రాలు లక్షలు వెచ్చించి నిర్మించిన అరకొర వసతులు మంచిరు లేక విద్యుత్తు లేక సతమతం అవుతున్న చిన్నారులు, సిబ్బంది.గత ప్రభుత్వ హయం లో నూతనంగా 3 భవనాలకు గాను 27 లక్షలు రూపాయలు మంజూరు చేసి ఒక్కొక్క భవనానికి 9 లక్షలు వెచ్చించి నిర్మించిన అరకొర వసతులతో కొనసాగిస్తున్న సిబ్బంది.భవన ప్రారంభోత్సవం నుండి నీటి సరఫరా ఇవ్వకపోవడం తో పక్క కాలని నుండి మోసుకొస్తునట్టు సిబ్బంది వాపోతున్నారు. అలాగే విద్యుత్తు కనెక్షన్ ఇవ్వకపోవడం తో పిల్లలు ఉక్కపోతలతో బాధపడుతున్నారు అని తెలిపారు. రాబోయే ది వేసవి కాలం కాబట్టి రాబోయే రోజుల్లో సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని తెలుపుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిశరించవలసింది గా సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఆధార్ సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యం సరికాదు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):అందుబాటులో ఉండే వారికి అప్పగించాలని డిమాండ్ భారత రాష్ట్ర సమితి పార్టీ యువజన నాయకులు నిమ్మగడ్డ ప్రవీణ్ మంగపేట:మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ సమీపంలో ఉన్నటువంటి ఆధార్ సెంటర్ ప్రజలకు అందుబాటులో లేకుండా పోతుందని మండలంలోని సూదుర గ్రామాలనుంచి చిన్నపిల్లలను,వికలాంగులను, ప్రస్తుత ఆధార్లో తప్పిదాలు ఉన్నవారు సరిచేపించుకోవడానికి రాగా ఆధారకేంద్రం మూసి ఉండటం తో ఒకింత నిర్లక్ష్యం చెందుతున్నారని బిఆర్ఎస్ యువజన నాయకుడు నిమ్మగడ్డ ప్రవీణ్ ఆరోపించారు సంబంధితధికారులు పరిస్థితి తెలుసుకొని చర్యలు తీసుకొని పని వేళలో ప్రజలకు అందుబాటులో ఉండే నిరుద్యోగులకు అవకాశం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మీసేవ నిర్వాహకులకే ఆధార్ సెంటర్ అప్పగించడంతో తమ పనివత్తిడి వల్ల ఆధార్ సెంటర్ తెరవని పరిస్థితి అన్నారు వారి నిర్వహం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు అంతేకాకుండా విద్యాసంస్థల్లో కొత్తగా వచ్చిన అవకాశాలవలన చిన్న పిల్లల ఆధార్ కార్డులు తప్పులు ఉండటం వలన ఆధార్లో తప్పులను సరి చేసుకోవడానికి నెలల సమయం పడుతుందని ప్రజల ఇబ్బందులను గుర్తించి వీటన్నిటికీ శ్వాస్థి పలకాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు

## బసంత్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గద్దెల మహేందర్ వారి కుటుంబాన్ని పరామర్శించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్ ) పాలకుర్తి మండలం సోమవారం రోజున బసంత్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొన్న గద్దెల మహేందర్ హార్ట్ ఎటాక్ తో మరణించగా వారి నివాసనికి వెళ్లి వారి కుటుంబాని ఓదార్చి, పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ , రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకేరు వాగు ఎండింది అన్నదాత కడుపు మాడింది కానరాని నీళ్ల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న రావూరు రైతులు



శుభోదయం న్యూస్ పర్వతగిరి: రైతుల సమస్యలు తెలుసుకొని వెంటనే స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సాగునీరు లేక బోర్లు పడక అరి గోసలు పడుతున్న అన్నదాతకు అండగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రావూరు గ్రామంలోని ఆకేరు వాగుపై ఉన్న చెక్ డ్యామ్ ఎండిపోయి ఆ గ్రామ రైతులు సాగునీరు రాక చేతికి వచ్చిన పంట ఎండి పోతుందని చేసేది ఏమి లేక చావే మాకు శరణ్యం అని నీరు కోసం బిక్కు బిక్కు మంటూ ఎదురు చూస్తున్న రైతులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కి ఫోన్ చేసి తమ గోడు వెళ్ళబోసుకోగా వెంటనే స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీలకు అతీతంగా రైతుల కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐజు% ల తో ఫోన్లో మాట్లాడి నీటిని విడుదల చేయాలని కోరడం జరిగింది. గ్రామానికి వెళ్లి వారి సమస్య తెలుసుకొని సంబంధింత అధికారులతో మాట్లాడి నీళ్లు వచ్చేలాగా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూవర్ధన్నపేట నియోజకవర్గంలో ఎండాకాలం కూడా చెరువులు మత్తడి పడేవాని కాంగ్రెస్ వస్తేనే కష్టాలు తప్పవని అన్నారు, ఈ ఆకేరు వాగు చెక్ డ్యామ్ ఎప్పటికి నీటితో కళకళ లాడుతుండేదని ఈ చెక్ డ్యామ్ మీద కొత్తపల్లి, ల్యాబర్తి, బంధనపల్లి, కొత్తూరు, రోళకల్లు, రావూరు, పర్వతగిరి, కల్లెడ, అన్నారం,సోమారం జామస్థాన్ పురం, మడిపల్లి, గుర్తూరు రైతులు ఈ నీళ్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తూ సుమారు 1000 ఎకరాల పైచిలుకు పంట సాగు చేస్తున్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల చేయాలని కోరారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు మండల పార్టీ అధ్యక్షులు. ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,మాజీ వైస్ ఎంపీపీ . మాజీ ఎంపీపీ కమలా పంతులు. మాజీ సర్పంచులు చింతపట్ల మారుతి సోమేశ్వరరావు. బండి సంతోష్. ఆమడగాని రాజు యాదవ్ విజయ్ మాడుగుల రాజు ఎంపిటిసి పర్వతగిరి ఉప సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్లు ఆమ్లా నాయక్. నరేష్. . సొసైటీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ. పార్టీ గడ్డి యాకయ్య మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్. మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బీరప్ప జాతర



హత్నూర : (శుభోదయం న్యూస్)శిల్పిశెట్టి మండలం హజ్జమరి గ్రామపంచాయతీలో ఆదివారం నుండి మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా బీరప్ప జాతర జరుగుతుంది. ఆదివారం నాడు సాయంత్రం బీరప్పకు దేవునికి బోనాలు చేయడం జరిగింది. మరియు బీరప్ప స్వామికి పట్టం వేసి గొల్ల కురుమ వాళ్ళు కథ చెప్పడం జరిగింది తదునంతరం బీరప్ప స్వామికి పోతురాజుల విన్యాసం మేకపోతుల గంభీరం అంగరంగ వైభవంగా చేశారు. గ్రామ ప్రజలందరూ మరియు మారుమూల గ్రామ ప్రజలందరూ భారీ ఎత్తున పాల్గొని బీరప్ప స్వామికి ఘనంగా పూజలు చేశారు. మూడు రోజులపాటు ఈ బీరప్ప జాతర జరగనుందని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి విరాళం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



జిన్నారం : (శుభోదయం న్యూస్)సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలో దేవాలయాల అభివృద్ధికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి విరాళం అందజేశారు. కాజిపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ కాశీ విశాలాక్షి విశ్వనాథ గణపతి నూతన దేవాలయానికి ఒక్క లక్ష ఒక్క వెయ్యి ఒక



వంద 16 రూపాయలు అలాగే సోలక్‌పల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి 40 వేల రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికతను ప్రోత్సహించేందుకు, దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. నియోజకవర్గ ప్రజలు భగవంతుడి కృపతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా దేవాలయాల నిర్వాహకులు గోవర్ధన్ రెడ్డిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాజిపల్లి, సోలక్ పల్లి, గ్రామస్థులు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జీఎంఆర్



పటాన్చెరు(శుభోదయం న్యూస్ ):సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం,



జాతర కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదునంతరం ఆలయ కమిటీ నిర్వాకులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వారియర్ దేవేందర్ రావు పై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నాం..

### ములుగు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మీ పరిపాలన వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులా..?– రైతాంగం సమస్యలపై ప్రశ్నించిన ఒక యువ రైతు దేవేందర్ పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ లో అక్రమ కేసులు బనాయించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగజారుడు తనానికి నిదర్శనం. నిర్భందాలతో నిజాలు దాగవు..నిలదీసిన వాళ్ళపై కేసులు పెట్టడం దుర్మార్గపు చర్య ములుగు భిడ్డలపై కేసులు పెట్టేందుకా ఈ ప్రాంత ప్రజలు మిమ్ముల గెలిపించింది. కేసులకు భయపడేది లేదు..దేవెందర్ రావు కు పార్టీ అండగా ఉంటుంది.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ6 గ్యారంటీలను అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నందుకు మా సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు పెట్టి ఆనందాన్ని పొందడం అనేది కాంగ్రెస్ పార్టీకే చెల్లింది ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టడం పై కేంద్రీకరణ ఆపి ప్రజలకు పథకాలను అందుబాటులోకీ తీసుకురావడానికి ప్రయత్నించాలి అని ఈ సందర్భంగా బడే నాగజ్యోతి గుర్తు చేశారు కేసులకు మా బి ఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ఎవరు భయపడరని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అక్రమాలను అన్యాయాలను ఎప్పటికీ ఎండగడుతూనే ఉంటామని మా సోషల్ మీడియా వారియర్స్ కి రాష్ట్ర బిఆర్ ఎస్ పార్టీ నాయకత్వం మరియు ములుగు బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుంది మా పార్టీ కార్యకర్తలు జోలికి వస్తే సహించేది లేదని ఈ సందర్భంగా ములుగు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి హెచ్చరించారు

## గిరిజనుల గురించి అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే చిర్రి

### జీవో నెంబర్ 3 అమలుపై సభ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే.



(శుభోదయం న్యూస్ ), జీలుగుమిల్లి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గిరిజనుల సమస్యలను ప్రస్తావిస్తూ, నియోజకవర్గ అభివృద్ధిపై తన గళాన్ని విప్పారు. గత ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాంతాన్ని పూర్తిగా సర్వనాశనం చేసారని కనీస వసతులు కూడా గిరిజనులకు కల్పించలేదని విమర్శించారు. గిరిజనుల హక్కులను కాపాడే జీవో నెంబర్ 3 ను పునరిద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. మెగా డీఎస్సీ ద్వారా గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ గిరిజన విద్యార్థులకు ఐటీడీఏ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని, ట్రైబల్ ఫండ్ కేటాయింపులో అన్యాయాన్ని సరిదిద్దాలని పేర్కొన్నారు. మైదాన ప్రాంతాల్లో ఉన్న గిరిజనులను ఏజెన్సీ పరిధిలో చేర్చి వారికి హక్కులు కల్పించాలన్నారు. గత ఆరు దశాబ్దాలుగా గిరిజన గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి జరగలేదని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామానికి సీసీ రోడ్లను అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేస్తోందని తెలిపారు. పోలవరం నియోజకవర్గానికి మరిన్ని నిధులు కేటాయించేందుకు తనవంతు కృషి చేస్తానని పోలవరం ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## పోలవరంలో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా : ఎమ్మెల్యే చిర్రి



(శుభోదయం న్యూస్), జీలుగుమిల్లి : గత వైకాపా ప్రభుత్వం లో పూర్తిగా వెనుకబడిన పోలవరం నియోజకవర్గానికిఅభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు గిరిజనుల హక్కులు, అభివృద్ధిపై స్పష్టమైన స్థాయిలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో గిరిజనులకు జరిగిన అన్యాయాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారా వాటిని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని కోరారు. జీవో నెంబర్ 3 రద్దుతో గిరిజనుల ఉపాధి అవకాశాలు పూర్తిగా దెబ్బతిన్నాయని దాన్ని మళ్లీ అమలు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. అలాగే ఐటీడీఏ నిధులు గిరిజన విద్యార్థులకు, నిరుద్యోగులకు సమర్థవంతంగా వినియోగించాలని పేర్కొన్నారు . ప్లెయిన్ ఏరియాలో ఉన్న గిరిజనులను ఏజెన్సీ ప్రాంతంలో చేర్చి వారికి హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసినప్పటికీ, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి పనులు కొనసాగిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## : శ్రీ భూలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం



(శుభోదయం న్యూస్), జీలుగుమిల్లి: మండలంలోని దర్భగూడెంలో శ్రీ భూలక్ష్మి అమ్మవారి 50 వార్షికోత్సవ ఉత్సవాలు (తిరునాళ్ళు) సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి గద్దమణుగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము హాజరయ్యారు. వీరికి అర్చకులు మంగళ వాయిద్యాలతో, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రవికుమార్ శ్రీ భూలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి రాఘవరెడ్డి, ముప్పిడి సురేష్ రెడ్డి, అంబటి పుల్లారెడ్డి, చౌదరి రెడ్డి, కోనేటి హనుమంతరావు, దాసరి సతీష్ రెడ్డి, పైడిమర్ల జగన్ మోహన్ రెడ్డి, శ్యామల ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవరంగంలో జాతీయస్థాయి

### ఉగాది పురస్కారం, బంగారు పతకం అవార్డు అందుకున్న కృష్ణకుమారి...

డుంబ్రిగుడ : అల్లూరి జిల్లా అరకు నియోజవర్గం డుంబ్రిగూడ మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో సిఆర్టిగా ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తున్న కమ్మిడి. కృష్ణకుమారి సామాజిక సేవారంగంలో జాతీయస్థాయి ఉగాది పురస్కారం, బంగారు పతకం అవార్డు హైదరాబాద్ రవీంద్ర భారతి వేదికలో అందుకున్నారు. దీంతో మండల ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భం ఆమె కుటుంబ సభ్యులతోపాటు పలువురు ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ కృష్ణకుమారి అల్లూరి జిల్లా మన్య ప్రాంతంలో ఎనలేని సేవలు అందిస్తూ అందరి మన్ననాలు పొందిందని చెప్పారు. కస్తూరిబా పాఠశాలలో సిఆర్టిగా విధులు నిర్వర్తిస్తూ ఆమెకు వచ్చే ఎంతో కొంత వేతనంలో కొంత మన్య ప్రాంతంలో ఉన్న పేద ప్రజలకు, తల్లిదండ్రులు లేని చిన్నారులకు ఆమె ప్రతి గ్రామంలో పర్యటించి ఆర్థిక సహాయాలు అందిస్తుందని అన్నారు. ప్రపంచాన్ని గడగడలాడించిన మహమ్మారి అయినా కరోనా సమయంలో కూడా ఆమె తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనేకమంది పేద కుటుంబాల కోసం, తల్లితండ్రులు లేని చిన్నారుల కోసం కాలినడకతో అనేక మారుమూల గ్రామాలలో ఆమె పర్యటించి నిత్యవసర సరుకులతో పాటు అనేక వస్త్రాలు పంపిణీ చేసిన ఘనత ఆమెదని చెప్పారు. ఇటువంటి అనేక సేవలు అందించిన ఆమెకు గుర్తించి విశ్వశాంతి పురస్కారం 2025 ఉగాది పురస్కారం, బంగారు సేవ పథకం అవార్డు అందించడంతో ప్రతి ఒక్కరు సంతోషిస్తున్నమన్నారు. మరింత అనేక సేవలు ఆమె అందించేందుకు ప్రతి ఒక్కరు ఆమెకు సహాయ సహకారాలు అందించాలని ఆయా ప్రజా సంఘ నాయకులు కోరారు.

## రోడ్డు పనులపై నివేదిక ఇవ్వండిఅటవీశాఖాధికారులకు ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆదేశం

అల్లూరి జిల్లా:అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలోకొండ శిఖరచిన్నకోనల తదితర గ్రామాలరోడ్డు నిర్మాణానికి అటవీశాఖ అధికారులు సహకరించాలనిరాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆదేశించారు.“రోడ్డు పనులను అటవీశాఖాధికారులు ఆటంకపరుస్తున్నారంటూ గిరిజనుల నిరసన చేపట్టిన విషయమై వచ్చిన పత్రికా కథనాలపై కమిషన్ చైర్మన్ శంకరరావు స్పందించారు. అనంతగిరి మండలం నాన్‌షెడ్యూల్ రొంపల్లి పంచాయతీ పరిధి కొండ శిఖరగ్రామాలైన చిన్నకోనల, భూరిగా, వనిజతో పాటు ఎన్ ఆర్‌పురం పంచాయతీ పరిధి మరో ఐదు గ్రామాలకు రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసినప్పటికీ అటవీశాఖ అభ్యంతరం తెలుపుతోందంటూ చిన్నకోనల, వనిజ గ్రామాల వద్ద గిరిజనులు నిరసన ప్రదర్శనలు చేపట్టారు.ఆయా రోడ్లకు నిధులు మంజూరు , తదనంతరం అటవీశాఖ అభ్యంతరాలపై కమిషన్ కు నివేదిక సమర్పించాలని చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు సంబంధిత అధికారులకు ఆదేశించారు.గిరిజనుల జీవనానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై అలసత్వం వహించరాదన్నారు.

## ఇప్పుడిప్పుడే రెక్కలు తొడుగుతున్న చికెన్ ధరలు

:కోళ్లకి వస్తున్న బర్డ్ ఫ్లూ తగ్గుముఖం పట్టింది. క్రమంగా కోళ్ల మరణాలు తగ్గాయి. వేసవికాలం కావడంతో కోళ్లను పెంచేందుకు అయ్యే ఖర్చు విపరీతంగా పెరిగింది. దానికి తోడు జనంలో అవేర్నెస్ పెరిగింది. నెమ్మదిగా ప్రజలు చికెన్ వైపుకి తిరుగుతున్నారు. దరిమిలా చికెన్ ధరలు నెమ్మదిగా రెక్కలు తొడుక్కుంటున్నాయి. త్వరలోనే చికెన్ ధరలు ఆకాశాన్ని అంటుతాయని వ్యాపారులుఅంటున్నారు.
రామచంద్రపురం (ప్రభ న్యూస్) ప్రతినిధి :కోడి మాంసం గుడ్డు నిన్న, మొన్నటి నుంచే తింటున్నామా ఏంటి? మన తాతల కాలం నుంచీ ఇంకా చెప్పాలంటే ఆది మానవుడుగా ఉన్నప్పటి నుంచి ఎంతో ఇష్టంగా తింటూనే ఉన్నాం. ఎప్పుడూ లేని బర్డ్ ఫ్లూ ఇప్పుడు వచ్చేసిందా? చికెన్ తింటే బర్డ్ ఫ్లూ వచ్చేస్తుందని సామాజిక మాధ్యమాలలో ప్రచారం జోరు అందుకుంది. ఇదంతా చికెన్ కి ప్రత్యామ్నాయమైన మేక మాంసం,చేపల విక్రయాలను పెంచేందుకు చేసే దుష్ట ప్రయత్నం అని కొందరు అభిప్రాయపడు తున్నారు. ఏది ఏమైనా గాని మాంసం ప్రియులంతా సోషల్ మీడియాలో వచ్చిన ఈ అపోహలకు భయపడ్డారు. చికెన్ ముక్క ముట్టడం మానేశారు. దాంతో చికెన్ రేటు అదః పాతాళానికి పడిపోయింది.పర్యవసానంగా చేపలు, మేక మాంసం ధరలు గణనీయంగా విపరీతంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో మాంసప్రియులు మటన్, చేపలపై పడ్డారు. దాంతో చికెన్ తింటే బర్డ్ ఫ్లూ వచ్చేద్దన్న పుకారు మరింత వేగంగా పాకింది. వారిలో భయాందోళన పుట్టించింది. అంబేద్కర్ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల అంగన్వాడీలలో చిన్నారులందరికీ గుడ్డును బాగా ఉడికించి ఎప్పటిలాగే పెట్టాలని ఆదేశించడాన్ని సైతం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. చికెన్,ఎగ్ బాగా ఉడికించి తింటే ఏమి కాదనీ, ఐనా బర్డ్ ఫ్లూ అనేది మనుషులకు రాదని, కేవలం పక్షులకు వచ్చే వ్యాధి అని ఎంతమంది డాక్టర్లు,పశు వైద్యులు ఎన్ని రకాలుగా చెప్పినా ఎవరూ వినలేదు. ఈ విషయంలో ప్రభుత్వపరంగా ప్రజలలో అవగాహన కల్పించే చర్యలు అంతగా లేకపోవడం చెప్పుకోదగిన విషయం. కాలగమనంలో పుకారుల వేడి కాస్తా చల్లారి నెమ్మదిగా ప్రజలు వాస్తవ పరిస్థితికి వచ్చి చికెన్,గుడ్డును నెమ్మది నెమ్మది గా మళ్లీ తినడం ప్రారంభించారు. ఈలోగా ప్రతి చోట బర్డ్ ఫ్లూ కారణంగా చనిపోయే కోళ్ల సంఖ్య విపరీతంగా తగ్గింది. వ్యాధి సైతం తగ్గుముఖం పట్టింది.దాంతో చికెన్ ధరలు మళ్లీ కొంచెం కొంచెంగా రెక్కలు తొడుక్కుంటున్నాయి. ఏపీలో చికెన్ ధరలు కొంచెం కొంచెంగా పుంజు కుంటున్నాయి. విజయ వాడలో కేజీ చికెన్ ధర 200 రూపాయలకు చేరింది. అంతకు ముందు కేజీ ధర రూ.100 నుంచి రూ. 150 పలకగా.. ప్రస్తుతం రూ.50 పెరిగి రూ.200లకు

## దృష్టిలోపం ఉన్నా న్యాయవిభాగంలో ఉద్యోగాలకు అర్హులే



న్యూఢిల్లీ : చారిత్రాత్మక తీర్పు వెల్లడిలో భాగంగా దృష్టిలోపం ఉన్న వ్యక్తులకు న్యాయవిభాగంలో ఉద్యోగ అవకాశాలను తిరస్కరించలేమని సుప్రీంకోర్టు సోమవారం పేర్కొంది. కొన్ని రాష్ట్రాల్లో న్యాయవిభాగాల్లో దృష్టిలోపం ఉన్న అభ్యర్థులకు రిజర్వేషన్ మంజూరు చేయకపోవడాన్ని సుమోటోగా స్వీకరించిన కేసుతో పాటు ఆరు పిటిషన్లపై గతేడాది డిసెంబర్3న జడ్జీలు జె.బి.పార్థివాలా, ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. న్యాయ విభాగం నియామకాలలో విభిన్నప్రతిభావంతులు ఎటువంటి వివక్షను ఎదుర్కోకూడదని, కటాఫ్ లేదా విధానపరమైన అడ్డంకులను తొలగించి సమానత్వాన్ని కల్పించేందుకు రాష్ట్రం నిశ్చయాత్మక చర్యను చేపట్టాలని జడ్జి ఆర్. మహదేవన్ పేర్కొన్నారు. కేవలం వైకల్యం కారణంగా ఏ అభ్యర్థినీ పరిగణనలోకి తీసుకోకుండా ఉండకూడదని తీర్పు పేర్కొంది. మధ్యప్రదేశ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (రిక్రూట్‌మెంట్ మరియు సర్వీస్ షరతులు) రూల్స్ 1994లోని కొన్ని నియమాలను కూడా సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. దృష్టిలోపం ఉన్న, తక్కువ దృష్టి ఉన్న అభ్యర్థులను న్యాయసేవల్లోకి ప్రవేశించకుండా నిషేధించాయి. తీర్పు వెల్లడైన అనంతరం .. ఎంపిక ప్రక్రియలో పాల్గొన్న పిడబ్ల్యుడి (విభిన్న ప్రతిభావంతులు) అభ్యర్థులను న్యాయసేవా విభాగంలోకి తీసుకోవాలని పేర్కొంది. ఆ అభ్యర్థులు అర్హులైతే ఖాళీగా ఉన్న పోస్టులలో నియమించాలని తెలిపింది.

## మార్చి 4 వరకు చర్యలు చేపట్టవద్దు



ముంబయి : సెబీ మాజీ చైర్‌పర్సన్ మాధబి పురీ బచ్‌పై మార్చి 4వరకు చర్యలు చేపట్టవద్దని బాంబే హైకోర్టు సోమవారం అవినీతి నిరోధక బ్యూరో (ఎసిబి)ని ఆదేశించింది. స్టాక్ మార్కెట్ అవకతవకలు, నియంత్రణల ఉల్లంఘనకు సంబంధించిన ఆరోపణలపై మాధబిపురి బచ్ సహా ఐదుగురు అధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఎసిబిని ముంబయిలోని ప్రత్యేక న్యాయస్థానం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై మాధబిపురీ, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ) ఎండి సుందరరామన్ రామమూర్తి సహా మరో నలుగురు సోమవారం బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లను అత్యవసర విచారణ చేపట్టాలని జస్టిస్ ఎస్.జి.డిగే సింగిల్ జడ్జి బెంచ్‌ను కోరారు. ఈ పిటిషన్‌ను మంగళవారం (మార్చి 4) విచారణకు షెడ్యూల్ చేసింది. అప్పటి వరకు ప్రత్యేక కోర్టు ఆదేశాలపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఎసిబిని ఆదేశించింది. అశ్వని భాటియా, అనంత్ నారాయణ్ జి. కమలేష్ చంద్ర వర్ష్ణేల తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. మాధబిపురి బచ్, బిఎస్ఇ ఎండి. సుందరరామన్ రామమూర్తి, ప్రజా ప్రయోజనాల డైరెక్టర్ ప్రమోద్ అగర్వాల్ తరపున సీనియర్ న్యాయవాది అమిత్ దేశారు వాదించారు. సెబీలో పెద్ద ఎత్తున ఆర్థిక మోసం, నియంత్రణ నిబంధనల ఉల్లంఘన, అవినీతి జరిగిందని ఆరోపిస్తూ థానేకు చెందిన జర్నలిస్టు సపన్ శ్రీవాస్తవ దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదైంది. 1992 సెబీ చట్టం, దాని అనుబంధ నిబంధనలను ఉల్లంఘించి ఇతర నియంత్రణ అధికారుల ద్వారా 1994లో బిఎస్ఇలో 'కాల్స్ రిఫైనరీస్ లిమిటెడ్' కంపెనీ షేరు నమోదుకు అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు.

## మాయావతి నిర్ణయం శిలాశాసనం : ఆకాశ్ ఆనంద్



లక్నో : బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) అధ్యక్షురాలు మాయావతి నిర్ణయం తనకు శిలాశాసనమని ఆకాశ్ ఆనంద్ సోమవారం పేర్కొన్నారు. ఆమె నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని, కట్టుబడి ఉంటానని అన్నారు. ఈ నిర్ణయం తనపై కొంత మానసిక ఒత్తిడి కలిగించిందని, అయితే తాను సవాలుగా స్వీకరించానని అన్నారు. భవిష్యత్తులో ఇంకా పోరాటం చేయాల్సి వుందని స్పష్టం చేశారు. తాను మాయావతి కేడర్‌నని, తన నాయకత్వంలో తాను త్యాగం, విధేయత, అంకితభావం వంటి జీవితపాఠాలను నేర్చుకున్నానని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బిఎస్‌పి నిజమైన కార్యకర్తగా తనను తాను భావిస్తానని, క్లిష్ట సమయాల్లో సహనం, దృఢసంకల్పం ఒక వ్యక్తికి నిజమైన మిత్రులని అన్నారు. పార్టీ, దాని లక్ష్యం, సమాజ హక్కుల కోసం పూర్తి అంకితభావంతో చివరి శ్వాస వరకు పోరాడతానని అన్నారు. ప్రతిపక్షాలు తన రాజకీయ జీవితం ముగిసిందని భావిస్తున్నారని, కానీ దోపిడీకి గురైన కోట్లాది మంది దళితులు, అణగారిన, పేద ప్రజల ఆత్మ గౌరవం కోసం పోరాడుతూనే ఉంటానని అన్నారు. పార్టీలో అన్ని కీలక పదవుల నుండి తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను మాయావతి తొలగించిన సంగతి తెలిసిందే. తాను ప్రాణాలతో ఉన్నంతవరకు పార్టీలో తనకెవ్వరూ వారసులు ఉండరని ప్రకటించారు.ు

## 1700 మంది సిబ్బంది మోహరించిన జపాన్ ప్రభుత్వం



టోక్యో : కార్చిచ్చును ఆర్పేందుకు సుమారు 1,700 మంది అగ్నిమాపక సిబ్బందిని మోహరించినట్లు జపాన్ ప్రభుత్వం సోమవారం పేర్కొంది. మూడు దశాబ్దాలలో ఇదే అతిపెద్ద కార్చిచ్చుతో సిబ్బంది పోరాడుతున్నట్లు తెలిపింది. గతవారం (ఫిబ్రవరి 27) నుండి ఒపునాటో నగరానికి సమీపంలో అంటుకున్న కార్చిచ్చుతో సుమారు 2,100 హెక్టార్లు (5,200 ఎకరాలు ) కాలి బూడిదైందని ఫైర్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ ఏజన్సీ ఓ ప్రకటనలో తెలిపింది. టోక్యో నుండి యూనిట్లతో సహా 14 నగరాల నుండి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. 16 హెలికాప్టర్లు, మిలటరీ సహా మంటలను ఆర్పేందుకు యత్నిస్తున్నారని పేర్కొంది. ఆదివారం నాటికి 84 భవనాలు దెబ్బతిన్నాయని అంచనా. మరిన్ని వివరాలు తెలియాల్సి వుందని ప్రకటించింది. ఓపునాటో నుండి భవనాలకు దగ్గరగా మంటలు, దట్టమైన పొగలు ఆప్రాంతాన్ని కమ్మేసిన దృశ్యాలు జపాన్ మీడియా ఎన్‌హెచ్‌కెలో ప్రసారమయ్యాయి. సుమారు 4,600 మంది నివాసితులను తరలించే యోచనలో ఉన్నట్లు తెలిపింది. ఇప్పటికే 2,000 మంది స్నేహితులు, బంధువుల నివాసాల్లో ఉండేందుకు వెళ్లారని, 1200 మందికి పైగా నిర్బంధ శిబిరాలకు తరలించారని అన్నారు. కార్చిచ్చుతో గతవారం ఇవాట్‌లోని ఉత్తరప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి మరణించారని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో రికార్డు స్థాయిలో అత్యంత తక్కువ వర్షపాతం నమోదైందని అన్నారు. గతేడాది జపాన్ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, అత్యంత వేడి వేసవిని ఎదుర్కొన్నట్లు వెల్లడించారు. 2025 ఫిబ్రవరి ఒపునాటో కేవలం 2.5 మిల్లి మీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. 1967లో ఫిబ్రవరిలో 4.4 మి.మీ. సాధారణ సగటు 41 మి.మీ కర్నా తక్కువ రికార్డును బద్దలు కొట్టినట్లు అధికారులు తెలిపారు.

# వ్యక్తిగత ప్రపంచం



'ఒక గ్రంథాలయం, ఒక గార్డెన్ ఉందంటే నీకు కావాల్సినవన్నీ ఉన్నట్టే' అన్నారు రోమన్ తత్వవేత్త సిసిరో. ఆ రెండింటితో పాటు ఇంకా ఎన్నో ఉన్నప్పటికీ, కేవలం గ్రంథాలయం గురించే ముచ్చటగా తలుచుకున్నారు ఇటీవల ముగిసిన 'జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్'లో తల్లి, రచయిత్రి సుధామూర్తితో అక్షతామూర్తి (బ్రిటన్ మాజీ ప్రధాని రిషీ సునాక్ భార్య) సంభాషిస్తూ తల్లికీ, తండ్రి (నారాయణ మూర్తి)కీ విడి పర్సనల్ లైబ్రరీలు ఉండేవనీబీ తల్లి దగ్గర సాహిత్యం, చరిత్ర పుస్తకాలుంటే, తండ్రి దగ్గర సైన్సు, టెక్నాలజీ పుస్తకాలుండేవనీబీ తానూ, తమ్ముడు రోహన్ రెంటినీ కలగలిపి చదివేవారమనీ చెప్పారు. అన్నట్టూ, రోహన్ మూర్తి పూనికతో 2015లో ప్రారంభమైన 'మూర్తి క్లాసికల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా' భారత సాహిత్యంలోని అన్ని క్లాసిక్స్ ఆంగ్లానువాదాలను ప్రచురిస్తోంది. ఏమైనా ఈ 'ఇన్ఫోసిస్' కుటుంబం పర్సనల్ లైబ్రరీ అనే భావనను మరోసారి సాహిత్య పాఠకులకు తియ్యగా గుర్తుచేసింది. వ్యక్తిగత లైబ్రరీ అనేదానికి నిర్దిష్ట కొలతలు లేవు. అన్ని సైజుల్లో, షేపుల్లో ఉంటుంది. అసలు ఏ ఆకృతి లేకుండా కేవలం పుస్తకాల దొంతర రూపంలోనూ ఉండొచ్చు. ఒంటరి పాఠకుడిగానూ, జీతం లేని లైబ్రేరియన్‌గానూ ద్విపాత్రాభినయం చేసే ఒకరి లైబ్రరీ ఇంకొకరి లైబ్రరీలా ఉండదు. అది వారి అభిరుచికీ, సౌకర్యానికీ అద్దం. పుస్తకాలను అక్షర క్రమంలో పెట్టుకుంటామా, సైజుల వారీగానా, వర్గీకరణ పరంగానా, రచయితల పరంగానా అన్నది వారి వారి ఛాయిస్. రక్కున తీసి చదువుకోగలిగే ఫేవరెట్స్ ఎక్కడ పెట్టుకోవాలో, రిఫరెన్స్ కోసం అవసరమయ్యే పుస్తకాలు ఎటువైపుంచాలో, ఎప్పుడోగానీ తీయమని తెలిసేవి ఎటు పక్కుంచాలో, అసలు ప్రతిపూటా తీయడం వల్ల నలిగిపోయ్యే నిఘంటువుల లాంటివి ఎక్కడ ఉంచితే మేలో, కొనడమేగానీ ఎన్నడూ పేజీ తిప్పిన పాపానపోని పుస్తకాలను ఏం చేయాలో ఎవరిది వారికే తెలుస్తుంది. ఏ పుస్తకం పక్కన ఏది వస్తే చెలిమి చేసినట్టుంటుందో, దేని పక్కన ఏది రాకుండా చూసుకుంటే గొడవ తప్పించినట్టు అవుతుందో కూడా చూసుకోవాలి. లైబ్రరీ అనేది భిన్న రూపాలుగా విస్తరించి ఉంటుందనేది నిజమే అయినా, ప్రాథమికంగా అది అచ్చు పుస్తకాల నిలయం. అమెరికా రచయిత్రి సూసన్ సోంటాగ్ దగ్గర 15,000 పుస్తకాల భారీ భాండాగారం ఉండేది. వాటిని ఆమె ఆర్ట్, ఆర్కిటెక్చర్, తత్వశాస్త్రం, మనస్తత్వశాస్త్రం, చరిత్ర, మతం... ఇలా ప్రక్రియలుగా విభజించి పెట్టుకునేవారు. అర్జెంటీనా%-% కెనడా రచయిత ఆల్బెర్టో మాంగ్వ్యేల్ దగ్గర ఏకంగా 35,000 పుస్తకాలు ఉన్నాయి. వాటిని ఎక్కడా సరిగ్గా సర్దుకోలేక ఫ్రాన్స్‌లో అవి పట్టేంతటి ఒక పాత భవంతి దొరికితే దాన్ని ఆయన కొనేశారు. ఇక అబ్బురపరిచే మేధానిధి లాంటి 'బాబాసాహెబ్' అంబేడ్కర్ తన జీవితకాలంలో తన నివాసం 'రాజగృహ'లో సుమారు యాభై వేల పుస్తకాలను సేకరించారు. ప్రపంచంలోనే అతి పెద్ద వ్యక్తిగత గ్రంథాలయాల్లో ఇదీ ఒకటి. వందల నుంచి వేల పుస్తకాల ఇంటి లైబ్రరీలు ఉన్న రచయితలు, సాహిత్య ప్రేమికులు తెలుగులోనూ గురజాడ అప్పారావు నుంచి మొదలుకొని ఎందరో ఉన్నారు. సాహిత్య వాసన ఉన్నవారికైనా ఒకరి ఇంటికెళ్తే ముందు చూపు పడేది వారింట్లో ఉన్న పుస్తకాలపైనే! అది సంభాషణకు మంచి ఊతం కాగలదు. కానీ అన్నీ మూటగట్టేసి అటక మీద పెట్టేసే జీవితపు కరుకు వాస్తవంలోకి మనుషులు జారిపోతున్నారు. అందుకే కనీసం ప్రదర్శన నిమిత్తం అయినా లైబ్రరీలు ఇళ్లల్లో ఆకర్షణగా ఉండటం లేదు. చేతిలో పుస్తకంతో కనబడటం పాత వాసనగా మారిపోయింది. కలిసి ఒక సినిమాకో, షాపింగ్‌కో వెళ్లినట్టుగా స్నేహంగా లైబ్రరీకి వెళ్లడం అనేది ట్రెండీగా ఉండటం లేదు. అందుకే పర్సనల్ లైబ్రరీలు అటుండనీ, అసలు లైబ్రరీలే తగ్గిపోతున్నాయి. పుస్తకాలను చదవడం బరువైపోతోంది, వాటిని నిర్వహించడం భారమైపోతోంది. "మనం చదివిన స్కూల్ లైబ్రరీలోని తెలుగు పుస్తకాలు గత పాతికేళ్లుగా చదివినవాళ్లు లేరుట. తీసేస్తున్నారని తెలిసి కొంచెం సొమ్ము ఇచ్చి కొనేశాను' అంటూ విశ్వం నుంచి మెసేజ్" అని మొదలవుతుంది విజయ కర్రా రాసిన 'ఆ ఒక్కటి' కథ. కథానాయకుడు పదో తరగతిలో ఉన్నప్పుడు రాసిన ప్రేమలేఖను ఆ అమ్మాయికి ఇచ్చే ధైర్యం లేక ఒక పుస్తకంలో పెడతాడు. ఇన్నింట్లో ఆ పుస్తకం ఏమిటో ఇన్నేళ్ల తర్వాత వెతకడం ఇందులో కథ. ఆ పుస్తకాల డబ్బాలు విప్పుతు న్నప్పుడు బయటపడే తెలుగు, బెంగాలీ, సంస్కృత, రష్యన్ రచయితల పేర్లు బయటికి చదువు కోవడం పుస్తక ప్రేమికులకు మాత్రమే అర్థమయ్యే సంతోషం. చివరకు 'భ్రమరవాసిని' నవల ఆఖరు పేజీలలో ఆ ప్రేమలేఖ బయటపడుతుంది. అలా 'మన జాతి సంపద' ఏమిటో తెలుస్తుంది. ఇటాలియన్ రచయిత అంబెర్తో ఎకో వ్యక్తిగత గ్రంథాలయంలో ముప్పై వేలకు పైగా పుస్తకాలు ఉండేవి. ఇందులో చాలా పుస్తకాలు చదవనివి ఉంటాయని దీన్ని 'యాంటీ-లైబ్రరీ' అని అభివర్ణించారు లెబనీస్-అమెరికన్ వ్యాసకర్త నసీమ్ నికోలస్ తలాబ్. ఒక్క క్లిక్ దూరంలో వందల ఈ-బుక్స్ అందుబాటులో ఉన్న సాంకేతిక యుగంలో, అవసరమైనది ఇట్టే బ్రౌజ్ చేయడం వీలుకాక పుస్తకాల దొంతరలన్నీ తిప్పి తిప్పలు పడాల్సిన పరిస్థితిలో... మన ఇంట్లో 'స్పేస్' ఇవ్వాల్సివచ్చే భౌతిక పుస్తకం విలువైనది అయివుండాలి. కానీ పుస్తకాలంటూ ఇంట్లో ఉండాలి. ఎందుకంటే డిజిటల్ పుస్తకం చదివిన ఫీలివ్వదుబీ పుస్తకంలోని విషయమే తప్ప, ఆ పుస్తకం బయటి వ్యవహారంతో ముడిపడే జ్ఞాపకాన్నివ్వదు. మనసుకు నచ్చే కొన్ని పుస్తకాలతో అయినా ఇంటిని అలంకరించుకుందాం. గుండెల్లో భౌతిక పుస్తకాన్ని పదిలపరుచుకుందాం.

# దక్షిణాదిపై 'పునర్విభజన' కత్తి




దక్షిణాది రాష్ట్రాలకు 'నియోజకవర్గాల పునర్విభజన' టెన్షన్ వెంటాడుతోంది. 2026 నాటికి రాజ్యాంగబద్ధంగా నిర్దేశించిన నియోజకవర్గ పునర్విభజన ప్రక్రియ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం తగ్గిపోవడమే కాక, నిధుల కేటాయింపులో కూడా తేడాలు వస్తాయని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయి. పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాలపై కత్తి వేలాడుతోందని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. గత మంగళవారం తమిళనాడు కేబినెట్ సమావేశం తరువాత తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఈ అంశంపై విస్తృతంగా చర్చించడానికి మార్చి 5న అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. దేశ ప్రధాన లక్ష్మైన జనాభా నియంత్రణలో తమిళనాడు విజయం సాధించిందని, అయితే తక్కువ జనాభా ఉండడం వల్ల లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో పార్లమెంట్‌లో తమిళనాడు సీట్లు తగ్గే అవకాశం ఉందన్నారు. ఒకవేళ సీట్లు తగ్గితే 39 కాకుండా 31 మంది ఎంపిలు మాత్రమే ఉంటారని అంచనాగా చెప్పారు. అందుకని రాజకీయ పార్టీలను అన్నిటినీ అఖిల పక్ష సమావేశానికి ఆహ్వానిస్తున్నట్లు స్టాలిన్ వివరించారు. దీన్ని బట్టి పార్టీల సిద్ధాంతాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని పునర్విభజనపై ఉద్యమించే పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాల్లో పునర్విభజన ప్రక్రియ ద్వారా పార్లమెంట్ స్థానాలు ఏమాత్రం తగ్గవని కేంద్ర హోం మంత్రి అమిత్ షా భరోసా ఇవ్వడం చర్చనీయాంశం అవుతోంది. తమిళనాడులోని కోయంబత్తూరులోని ఈశా కేంద్రంలో జరిగే శివరాత్రి వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన అమిత్ షా పునర్విభజన ప్రక్రియపై మాట్లాడడం విశేషం. ప్రధాని మోడీ ఇచ్చిన వాగ్దానం మేరకు దక్షిణ భారత రాష్ట్రాలకు ప్రోరేటా విధానంలో ఒక్క పార్లమెంట్ సీటు కూడా తగ్గదని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు తాము అన్యాయం జరగనివ్వబోమని హామీ ఇచ్చారు. దీనిపై వాస్తవాలను పరిశీలిస్తే జనాభా లెక్కల సేకరణ జరిగినప్పుడు చట్టసభల్లో రాష్ట్రాల స్థానాల సంఖ్యను కొత్తగా నిర్ధారించాలని టార్గెట్‌గా పెట్టుకోవడం రాష్ట్రాలకు తీరని ప్రతిబంధకమే. ఎందుకంటే దేశంలో జనాభాను పరిమితం చేయడానికి జనాభా నియంత్రణ చట్టాన్ని ఎప్పుడో అమలులోకి తెచ్చారు. ఈ లక్ష సాధనకు పాటుపడిన రాష్ట్రాల్లో జనాభా నియంత్రణలో సత్ఫలితాలు వచ్చాయి. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలు మూడు ప్రధాన కారణాలపై ఆందోళన చెందుతున్నాయి. కేంద్ర అధికార విభజనలో కానీ, నిధుల కేటాయింపులో కానీ ఉత్తరాది రాష్ట్రాలకు వాటి జనాభా ప్రకారం ఎక్కువ సింహభాగం దక్కడం మొదటి కారణం. జనాభా గణన తరువాత నియోజకవర్గాల పునర్విభజన జరిగితే పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ సీట్లు లభించే అవకాశం ఏర్పడడం రెండో కారణం. వయోవృద్ధుల జనాభా విషయంలో ఉత్తరాది రాష్ట్రాల్లో అసమతుల్యత కనిపించడం మూడో కారణం. అనుకొన్న ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన 2026 లో చేపట్టాలనుకుంటే ఆలోపుగానే జనాభా లెక్కల సేకరణ పూర్తి కావాలి. అయితే లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న స్థానాల సంఖ్య 1971 జనాభా లెక్కల ప్రాతిపదికన నిర్ధారణ అయింది. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణను 2001 జనాభా లెక్కల సేకరణ జరిగే వరకు స్తంభింపచేస్తూ 1976లో ఎమెర్జెన్సీ కాలంలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ నిర్ణయం తీసుకున్నారు. దాని పరిధులను 2026 తర్వాత జరగబోయే మొదటి జనాభా లెక్కల వరకు వాయిదా వేస్తూ 2001లో 84 వ రాజ్యాంగ సవరణ తీసుకువచ్చారు. ప్రధాని మోడీ ప్రభుత్వం లోక్‌సభలోనూ, రాష్ట్రాల శాసనసభల్లోనూ మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం తీసుకువచ్చిన నేపథ్యంలో నియోజకవర్గాల పునర్వవస్థీకరణకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ రిజర్వేషన్లు ప్రస్తుత లోక్‌సభ స్థానాల బట్టి కాకుండా కొత్తగా సేకరించే జనాభా లెక్కల ప్రకారం జరిగే పునర్వవస్థీకరణ వల్ల పెరగనున్న లోక్‌సభ స్థానాల ఆధారంగా ఇవ్వాలని నిర్ణయించడమే ఇందుకు కారణమైంది. 2021లో జరగవలసిన జనాభా లెక్కల సేకరణ ఆ ఏడాది కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. అయితే 2026లో పునర్వవస్థీకరణ చేపట్టాలని కేంద్రం సంకల్పించే సూచనలు కనిపిస్తున్నందున అప్పటికుండే జనాభా ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల లోక్‌సభ స్థానాలు ఇప్పుడున్న 42 నుంచి 34కి తగ్గిపోతాయని వాషింగ్టన్‌లోని కార్నెగీ ఎండోమెంట్ సంస్థ గతంలో ప్రకటించింది. అలాగే తమిళనాడులో 39 నుంచి 31కి తగ్గిపోతాయని అంచనా. 2026 నాటికి దేశ జనాభా 1.41 బిలియన్‌కు చేరుకోవచ్చని తెలుస్తోంది. అందుచేత నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి కావచ్చు. మహిళా రిజర్వేషన్ చట్టం కోసం జనాభా లెక్కల సేకరణ తప్పనిసరి. 1951, 1961, 1971 వరకు జనాభా లెక్కల సేకరణ జరిగింది. ఇదే పంథాలో జనాభా లెక్కల సేకరణ జరిగితే లోక్‌సభ స్థానాలు 543 నుంచి 753కు పెరిగే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో దక్షిణాది రాష్ట్రాల స్థానాలు 129 వరకు ఉంటున్నాయి. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే లోక్‌సభలో దక్షిణాది స్థానాల వాటా 17% వరకు తగ్గడమే కాక, హిందీ మాట్లాడే రాష్ట్రాల వాటా 60% వరకు పెరిగే అవకాశం కనిపిస్తోంది. పార్లమెంట్‌లో దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గితే రాజకీయ ప్రాబల్యం కూడా తగ్గినట్టే. బిజెపి ఆధిపత్యం ఉన్న హిందీ భాషా రాష్ట్రాల ప్రాతినిధ్యం పెరుగుతుంది. ఇది జాతీయ విధాన నిర్ణయాలపై ప్రభావం చూపిస్తుంది.

# ఆందోళనే అసలు 'పరీక్ష'



విద్యార్థులకు పరీక్షలు అనగానే ఆందోళన చెందడం మానసిక ఒత్తిడికి, మానసిక ఆందోళనకు గురికావడం చేస్తుంటారు. అనేక మంది విద్యార్థులకు జ్వరం రావడం, కొంత మంది విద్యార్థులకు నీరసంగా ఉండటం, మరికొంత మంది విద్యార్థులకు తల తిరగడం, వాంతులు చేసుకోవడం చేస్తున్నారు. మానసిక శాస్త్రవేత్తలు, వైద్యనిపుణులు, డాక్టర్లు విద్యార్థులకు పరీక్షల సమయంలో కనీసం 6 నుండి 7 గంటల వరకు నిద్ర అవసరమని అంటున్నారు. ఎంత ప్రతిభ కలిగిన విద్యార్థులైనా నిద్ర లేమి వల్ల చదివింది మరచిపోవడం, చదివినది జ్ఞాపకం రాక సమయం వృథా కావడం జరుగుతుంది. పరీక్ష హాల్ లో నిద్రపోవడం లాంటివి జరుగుతుంటాయి. పరీక్షలోని ఇన్విజిలేటర్ పేపర్ ఇవ్వగానే గబగబా రాయకుండా మొత్తం ఒకసారి ప్రశాంతంగా చదవాలి. ప్రశ్నాపత్రం చేతికిరాగానే ముందు మంచిగా వచ్చిన ప్రశ్నలను టిక్కు పెట్టుకోవాలి, తర్వాత మిగిలిన ప్రశ్నలను రాయాలి. ఈ విధంగా ప్రశ్నలు పూర్తి చేయాలి. 20 మార్కుల కోసం అర్ధగంట ముందు ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో కూడిన ప్రశ్నాపత్రం ఇస్తారు. అబ్జెక్టివ్ ప్రశ్నాపత్రం ఇవ్వగానే మెయిన్ పేపర్‌కు కట్టి రాయాలి. చివరి నిమిషంలో ఆబ్జెక్టివ్ ప్రశ్నాపత్రాన్ని కట్టకపోవడం వలన కంగారు ఎక్కువవుతుంది. అసలు పేపర్లు కిందికి మీదకు అవుతాయి. తల్లిదండ్రులు విద్యార్థులకు మార్కులు, ర్యాంకులు అంటూ మానసిక ఒత్తిడికి గురి చేయరాదు. కొంతమంది తల్లిదండ్రులకు తమ పిల్లలను వేరే పిల్లలతో పోల్చడం సరికాదు. విద్యార్థులు ఆత్మన్యూనతా భావం కలుగుతుంది. చివరి నిమిషంవరకు చదవడం శ్రేయస్కరం కాదు. కొంత మంది విద్యార్థులు బస్సులలో వెళ్తూ, ఆటోలలో వెళ్తూ, స్కూటర్ మీద వెళ్తూ చదువుతూనే ఉంటారు. పరీక్షహాల్‌లో వెళ్లే నిమిషం ముందు వరకు చదువుతూ ఆందోళన పడుతుంటారు. పరీక్షకు వెళ్ళే అర్ధగంట ముందు చదవడం పూర్తిగా ఆపివేసి ప్రశాంతంగా ఉండాలి. పరీక్షలకు ఏమేమి తీసుకెళ్ళాలి. పదవ తరగతి, ఇంటర్మీడియట్, పోటీ పరీక్షలు దేనికైనా వెళ్లేముందు హాల్‌టికెట్ తప్పకుండా తీసుకొనిపోవాలి. రెండు పెన్నులు, మంచినీటి బాటల్, దస్తీ (చిన్న టవల్ లాంటిది) తీసుకొనిపోవాలి. పరీక్ష సమయం కంటే అర్ధగంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవడం మంచిది. పరీక్ష కేంద్రంలో ప్రశాంతంగా ఉండాలి. ప్రశ్నతీరును బట్టి జవాబులు రాయాలి. ప్రశ్నల మార్కు లకు తగినట్లు సమాధానం ఉండాలి. కేవలం ఒకే ప్రశ్నను పట్టుకొని సమయం వృథా చేయకుండా ఏ ప్రశ్నకు ఎన్ని మార్కులు కేటాయించారు ఎంత సమయం కేటాయించుకోవాలి అనేది ప్రణాళికలు రూపొందించుకోవాలి. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్య అనేది విద్యార్థులకు భవిష్యత్తును నిర్ణయించే పరీక్షలు. పరీక్షలముందు ఎలా చదవాలి అనే ప్రశ్న అనేక మందిని వేధిస్తుంటుంది. ఇప్పటికే దాదాపు అన్ని పాఠాలను పూర్తి చేసుకొని పరీక్షలకు సిద్ధం అయి ఉంటారు. దాదాపు అకాడమిక్ పరీక్షలలో గత ఐదు, ఆరు సంవత్సరాల నుండి వచ్చిన ప్రశ్నలు మళ్ళీ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గతంలో జరిగిన పరీక్ష పేపర్లు ఒక్కసారి క్షుణ్ణంగా చదవాలి. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎక్కువగా చేసే తప్పు ఏమిటంటే ప్రశ్నలను సరిగ్గా చదవకపోవడం, చదివినా అర్థం చేసుకోవడంలో తొందరపాటు, ఆత్రుత వలన తెలిసిన విషయాలను కూడా తప్పుగా జవాబులు రాసే అవకాశం ఉంది. వివరించండి? సమర్థించండి, విశదీకరించండి, మీరు ఏకీభవిస్తారా? విభేదిస్తారా? అంటూ రకరకాలుగా అడిగే అవకాశం ఉంది. సమయం అనేది కూడా చాలా ముఖ్యం. చిన్న ప్రశ్నలకు సంక్షిప్తంగా, వ్యాసరూప ప్రశ్నలకు పెద్దగా జవాబులు రాయాలి. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలలో వ్యాకరణం, ఉత్తరాలు రాసే విధానం తెలుసుకోవాలి. గణితంలో చాలా మంది బెంబేలెత్తిపోతారు. ప్రణాళిక ప్రకారం ప్రతి రోజు ఐదు, ఆరు చిన్న లెక్కలు, ఐదు, ఆరు పెద్ద లెక్కలను చేస్తుండడంతో పరీక్షల సమయంలో ఒత్తిడిని తగ్గించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. భౌతిక, రసాయన, బయోలజీ సబ్జెక్టులలో ఎక్కువగా ఫార్ములాలు, ఈక్వేషన్స్, డయాగ్రామ్స్, రియాక్షన్ ప్రత్యేకంగా నోట్స్ రాసుకొని చదివితే మంచి మార్కులు సాధించడానికి అవకాశాలు ఉంటాయి. సాంఘిక శాస్త్రం లో భారత దేశం, ప్రపంచపటం, తేదీలు, సంఘటనలు, సమకాలీన అంశాలతో ముడిపెట్టి చదవడం, కథల మాదిరిగా చదివితే మంచి మార్కులు సాధించడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కష్టపడి చదివే కన్నా ఇష్టపడి చదివితే ఏ సబ్జెక్టైన సులభంగా కనిపిస్తుంది.

## మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ చేస్తాం



అమరావతి : మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ చేస్తామని మంత్రి లోకేష్ నేడు జరిగిన అసెంబ్లీ సమావేశాల ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు. సోమవారం ఏపి బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. అనంతరం 2025-26 బడ్జెట్ పై చర్చ జరుగుతుంది. వివిధ కేటాయింపులు, సంక్షేమానికి నిధులు తదితర అంశాలపై సభలో చర్చ జరగనుంది. ప్రశ్నోత్తరాల నేపథ్యంలో స్కూళ్లలో ప్రహారీ నిర్మాణం, డీఎస్సీపై అసెంబ్లీలో మంత్రి లోకేష్ సమాధానం ఇచ్చారు. మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ప్రహారీల నిర్మాణానికి రూ.3 వేల కోట్లు అవసరం అవుతుందని తెలిపారు. అన్ని కాలేజీలు, స్కూళ్లలో 'ఈగల్' బలందాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల ప్రహరీ గోడను పూర్తిచేయాలంటే రూ. 3 వేల కోట్లు అవుతుందని చెప్పారు. మనబడి-మన భవిష్యత్తు, ఉపాధి హామీ కింద దశల వారీ చేపడుతామన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్‌ను ఈ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో ఈగల్ టీంలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని కాలేజీలకు, పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పేరెంట్ టీచర్ మీటింగ్‌లో స్టార్ రేటింగ్ ఆధారంగా మౌలిక సదుపాయాలు, మంచి విద్య అందించడంలో ప్రణాళికలు వేస్తున్నామన్నారు. 117 జీవోతో నిరుపేదలకు విద్యను దూరం చేశారని, గత ప్రభుత్వ నిర్వాకంతో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారని విమర్శించారు. దీనికి ఓ ప్రత్యామ్నాయంపై సభ్యులతో చర్చించాలని నిర్ణయించామన్నారు. ఈరోజు మధ్యాహ్నం ఓ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులన్నీ పూర్తిచేస్తామన్నారు. 117 జీవోకు ప్రత్యామ్నాయంగా తీసుకువచ్చే జీవో ఆధారంగా సభ్యుల సలహాలతో ముందుకు వెళతామని తెలిపారు. నాడు నేడుపై ఆరోపణలు వచ్చాయని, నాణ్యత లేదన్నారని, దీనిపై రిపోర్టు తీసుకుని యాక్షన్ తీసుకుంటామని మంత్రి లోకేష్ వెల్లడించారు. రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. సీసీ టివీలు, లైటింగ్ పాఠశాలల వద్ద ఏర్పాటు చేస్తామన్నారు. లెర్నింగ్ ఎక్స్ లెన్స్ ఆఫ్ ఏపీ కింద సీఎస్ఆర్ నిధులు తెచ్చి అభివఅద్ధి చేయాలన్నారు. డిప్యూటీ సీఎం ఎలా అయితే సీఎస్ఆర్ ద్వారా అభివఅద్ధి చేస్తున్నారో అలా మనం కూడా చేద్దామని చెప్పారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి ప్రకటన విడుదల చేస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో నాలుగవ ప్రశ్న వైసీపీ సభ్యులు అడిగారు. వారికి సమాధానం ఇస్తాను అని డిప్యూటీ స్పీకర్ ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు.

## రేవంత్.. మార్చి ఎనిమిది మీకు డెడ్‌లైన్: కవిత హెచ్చరిక



హైదరాబాద్: మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదన్నారు బీఆర్ఎస్ ఎ?మ్మెల్సీ కల్వకుంట్ల కవిత. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదు అంటూ ఘాటు విమర్శలు చేశారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తుచేశారు. మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమాన్ని మొదలుపెట్టారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తల నుంచి 10వేల పోస్టుల కార్డులు సేకరించారు. అనంతరం, పోస్టు కార్డులను ముఖ్యమంత్రి రేవంత్‌కు పంపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హామీల అమలుపై మార్చి 8(మహిళా దినోత్సవం)న ప్రకటన చేయకపోతే 10వేల మంది మహిళలు పదివేల గ్రామాల్లోకి వెళ్తారు. లక్షలాది పోస్టు కార్డులు తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తాం. మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర లేదు. మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదు. వరంగల్ ఎయిర్‌పోర్టుకు రాణి రుద్రమాదేవి పేరు పెట్టాలి. ఈ విషయంలో మేము కూడా కేంద్రానికి లేఖ రాస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనకు.. ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్ప పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశం లేదు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెట్టాలి. అప్పుడు ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుంది. 18ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలి' అని డిమాండ్ చేశారు.

## టన్నెల్ లో చిక్కుకున్న వారిని బయటకు తీసుకురండి..!

### తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు




హైదరాబాద్: ఎస్ఎల్బీసీ టన్నెల్ ఘటనపై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్. టన్నెల్ ఘటన జరిగి 10 రోజులైనా కార్మికుల ఆచూకీ లేకపోవడం ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలైంది. దీనిపై ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించారు అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి. టన్నెల్ సహాయక చర్యలో ఆర్మీ, సింగరేణ రెస్క్యూ టీం, ఎన్డీఆర్ఎఫ్ లు పాల్గొన్నాయన్నారు ఏజీ. ఘటన జరిగిన నాటి నుంచి 24 గంటల పాటు సహాయక చర్యలు కొనసాగిస్తూనే ఉన్నామని హైకోర్టు తెలిపారు సుదర్శన్ రెడ్డి. సహాయక చర్యలను ప్రభుత్వం సైతం క్షుణ్ణంగా పరిశీలిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఏజీ వివరాలను నమోదు చేసిన హైకోర్టు.. ఈ పిల్ పై విచారణ ముగించింది. కాగా, ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో పదో రోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. టన్నెల్‌లో టీబీఎం మిషన్ కటింగ్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. అలాగే, నేడు కన్వేయర్ బెల్టు పునరుద్ధరణ చర్యలను అధికారులు చేపట్టారు. పిల్లర్ వేసి కన్వేయర్ బెల్టును విస్తరించనున్నారు. ఇక, టన్నెల్‌లో ఊరుతున్న నీటితో పనులకు ఆటంకం కలుగుతోంది. మరోవైపు.. టన్నెల్‌లో ఏడు మీటర్ల లోతు తవ్వినా కూడా కార్మికుల ఆచూకీ లభ్యం కావడం లేదు. జీపీఆర్ టెక్నాలజీ విఫలం కావడంతో గందరగోళం ఏర్పడుతోంది. పది రోజులుగా టన్నెల్‌లో ఉన్న వారి కోసం కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది. గత నెల 22వ తేదీన శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) తొలి సొరంగం పైకప్పు కుప్పకూలడంతో గల్లంతైన 8 మంది కార్మికుల ఆచూకీ తెలియరాలేదు. కార్మికులను బయటికి తీసుకొచ్చేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ సహాయక బృందాలు 10 రోజులుగా చేస్తున్నప్రయ త్నాలు ఇంకా ఫలించలేదు.

## అయోధ్య రామమందిరంపై ఉగ్రదాడికి ఐఎస్ఐ కుట్ర.. భగ్నం చేసిన భారత్

గాంధీనగర్: అయోధ్య రామమందిరంపై ఉగ్రదాడి చేసేందుకు ప్రయత్నించిన పాకిస్థాన్ ఐఎస్ఐ ఉగ్రదాడిని భారత్ భగ్నం చేసింది. గుజరాత్, హర్యానా యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ జాయింట్ ఆపరేషన్ నిర్వహించింది. ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగంగా హర్యానాలో ఉగ్రవాది రెహ్మాన్‌ను అరెస్ట్ చేసింది. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ తో సంబంధాలున్న ఉగ్రవాది అబ్దుల్ రెహ్మాన్ హర్యానా రాష్ట్రం ఫరీదాబాద్‌లో పట్టుబడ్డాడు. భద్రతా సంస్థల సమాచారం మేరకు.. ఐఎస్ఐ సంస్థ అబ్దుల్ రెహ్మాన్ ద్వారా అయోధ్య రామ్ మందిరంపై దాడి చేయించేందుకు ప్లాన్ చేసింది. ఉగ్రదాడిలో భాగంగా అబ్దుల్ రెహ్మాన్ రామమందిరంపై రెక్కీ నిర్వహించాడు. సమాచారాన్ని సేకరించి ఐఎస్ఐకి చేరవేర్చాడు. అనంతరం, అబ్దుల్ రెహ్మాన్ ఫైజాబాద్ నుంచి ట్రైన్‌లో మొదట ఫరీదాబాద్ చేరుకున్నాడు. ఫరీబాదాబాద్‌లో హ్యాండ్ గ్రనేడ్‌లను సేకరించాడు. వాటిని తీసుకుని ట్రైన్ ద్వారా అయోధ్య వెళ్లాల్సి ఉంది. అనంతరం ఆ హ్యాండ్ గ్రనేడ్‌తో రామమందిరంపై దాడి చేసేలా ప్లాన్ వేశాడు. అంతకంటే ముందే దేశ భద్రతా సంస్థలు అందించిన సమాచారంతో గుజరాత్ ఏటీఎస్, ఫరీదాబాద్ ఏటీఎస్ స్క్వాడ్ అబ్దుల్ రెహ్మాన్‌ను అదుపులోకి తీసుకున్నాయి. అయోధ్యరామ మందిరంపై ఉగ్రదాడిని భగ్నం చేశాయి.

## వాతావరణ మార్పులతో డెంగ్యూ ముప్పు



సాధారణంగా భారీ వర్షాలు కురిస్తే (వారంలో 150 మి.మీ కంటే ఎక్కువ) వరదల ప్రభావంతో దోమల గుడ్లు, లార్వా కొట్టుకుపోయి డెంగ్యూ కారక వ్యాప్తి తగ్గిపోవడం సహజం. అయితే వానపడడం, విరామం ఇవ్వడం, మళ్లీ కురవడం, తిరిగి ఆగిపోవడం ఈ రుతుపవన మార్పులు డెంగీ దోమల వృద్ధికి దోహదపడుతున్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 27 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు, మధ్యస్థ వర్షాలు, తేమ 60 నుంచి 78 శాతం నమోదవడం డెంగీ కేసులు అధికం కావడానికి కారణమవుతున్నాయి. జూన్ సెప్టెంబర్ మధ్య ఇలాంటి వాతావరణం ఏర్పడుతుండడంతో డెంగీ కేసులు భారీగా పెరిగే పరిస్థితి ఏర్పడుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. వాతావరణ మార్పులకు, డెంగీ కేసుల పెరుగుదలకు మధ్య దగ్గరి సంబంధం ఉందని పుణెలోని భారత ఉష్ణమండల వాతావరణ పరిశోధన సంస్థ (ఐఐటిఎం) వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న డెంగీ కేసుల్లో మూడోవంతు భారత్‌లోనే ఉండడం ఆందోళన కలిగిస్తోంది. పుణెలో ఉష్ణోగ్రతల ఆధారంగా నిర్వహించిన అధ్యయనంలో అనేక విశేషాలు వెలువడ్డాయి. ఒక వారంలో 150 మి.మీ వరకు మితంగా వర్షాలు కురిసినప్పుడు డెంగీ కేసులు పెరుగుతుండడాన్ని పరిశోధకులు గుర్తించారు. పుణెలో వర్షాకాలంలో సగటు ఉష్ణోగ్రత 27 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ వరకు ఉండటం డెంగీ దోమల వ్యాప్తికి అనుకూలమవుతోంది. దేశంలో ప్రజారోగ్య విభాగాలు నివేదించే కేసుల కన్నా వాస్తవ కేసుల సంఖ్య 282 రెట్లు అధికంగా ఉందని పరిశోధకులు తెలుసుకున్నారు. అందుకని డెంగీ ప్రాబల్యాన్ని రెండు నెలల ముందుగా గుర్తించడానికి కేసులను, మరణాలను తగ్గించడానికి స్థానిక సంస్థలు, ఆరోగ్యశాఖ ముందస్తుగా సన్నద్ధం కావడానికి, ఆ మేరకు ప్రణాళికలు రూపకల్పనకు ఈ అధ్యయనం దోహదపడుతుందని పరిశోధకులు చెబుతున్నారు. గత రెండు దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా డెంగ్యూ వ్యాప్తి ఎక్కువగానే పెరిగింది. 2000 నుంచి 2019 వరకు 5,00,000 నుంచి 50,00,000 వరకు కేసుల సంఖ్యలో పది రెట్లు పెరుగుదల కనిపించిందని ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది. 2019 సంవత్సరంలో 129 దేశాల్లో డెంగ్యూ కేసులు వ్యాపించాయి. కొవిడ్ మహమ్మారి వ్యాపించిన సమయంలో ఈ కేసుల నమోదు సరిగ్గా కాకపోయినప్పటికీ, 2023 నుంచి ఈ కేసులు అనూహ్యంగా పెరుగుతూనే ఉన్నాయి. 80 కి పైగా దేశాల్లో 5 మిలియన్ల కన్నా ఎక్కువ కేసులు నమోదై, 5000 కంటే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయారు. 2023 లో డెంగ్యూ కేసులకు అత్యంత ప్రభావితమైన దేశాల్లో బుర్కినాఫాసో ఒకటి. అమెరికాలో 2023 జనవరి 1 నుంచి 2023 డిసెంబర్ 11 వరకు మొత్తం 4.1 మిలియన్ డెంగ్యూ కేసులు నమోదు కాగా, 2049 మంది చనిపోయారు. దక్షిణ అమెరికా, మెక్సికో, ఆగ్నేయాసియాలోని పది దేశాల్లో డెంగ్యూ స్థానికంగా పాతుకుపోయింది. 2023లో బంగ్లాదేశ్, థాయ్‌లాండ్‌తో సహా అనేక దేశాల్లో డెంగ్యూ కేసులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణమండల వాతావరణంలో పట్టణ ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు వ్యాపిస్తున్నాయి. ఈ డెంగ్యూ వ్యాప్తికి కారణమైన ఈడెన్ దోమలను నాశనం చేయడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇంటెగ్రేటెడ్ వెక్టర్ మేనేజ్‌మెంట్ (ఐవిఎం)ను ప్రోత్సహిస్తోంది. తీవ్రమైన కడుపు నొప్పి, వాంతులు, ఉక్కిరిబిక్కిరిగా శ్వాసతీసుకోవడం, చిగుళ్లు లేదా ముక్కు నుంచి రక్తస్రావం, అలసట, విశ్రాంతి లేకపోవడం, వాంతి లేదా మలం లోంచి రక్తం చిమ్మడం, అధిక దాహం, శరీరం చల్లబడి రంగుమారడం ఇవన్నీ డెంగ్యూ లక్షణాలుగా వైద్యులు చెబుతున్నారు. తీవ్రమైన డెంగ్యూ జ్వరం వల్ల అవయవాలు దెబ్బతింటాయి. అంతర్గత రక్తస్రావం కలుగుతుంది. రక్తపోటు ప్రమాదకర స్థాయికి పడిపోతుంది. కొన్ని సందర్భాల్లో తీవ్రమైన డెంగ్యూ జ్వరం మరణానికి కూడా దారి తీస్తుంది. గర్భధారణ సమయంలో మహిళలకు డెంగ్యూ జ్వరం సోకితే డెలివరీ సమయంలో శిశువుకు వైరస్ ప్రసారం అయ్యే పరిస్థితి ఏర్పడవచ్చు. ఆ శిశువులు ప్రీమెచ్యూరిటీ, తక్కువ బరువుతో లేదా పిండం బాధకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. డెంగ్యూ వైరస్ రక్తంలో ప్లేట్‌లెట్స్‌ను నాశనం చేయనప్పటికీ, ప్లేట్‌లెట్ కౌంట్, పనితీరును దెబ్బతీసే సమస్యలను ప్రేరేపిస్తుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తికి 1,50,000 4,50,000 ప్లేటిలెట్స్/ యుఎల్ వరకు ఉంటుందని అంచనా. అయితే డెంగ్యూ వైరస్ సోకితే ప్లేట్‌లెట్ కౌంట్ 40,000 ప్లేట్‌లెట్స్ / యుఎల్ కంటే తక్కువ స్థాయికి పడిపోవచ్చు. ఇది సాధారణంగా డెంగ్యూ జ్వరం సంక్రమించిన మూడు నాలుగు రోజుల్లో సంభవిస్తుంది. సహ అనారోగ్యాలు, రోగ నిరోధక శక్తి, వయస్సు కూడా ప్లేట్‌లెట్ నష్టాన్ని పెంచుతాయి. అవసరమైతే సాధారణ రక్తమార్పిడి ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచుతుంది. ఈ చికిత్సలకు అదనంగా ప్లేట్‌లెట్ కౌంట్‌ను మెరుగుపర్చడానికి కావలసిన ఉత్తమ మార్గాల్లో ఆహారంలో రికవరీకి సహాయపడే ఆహార పదార్థాలను చేర్చడం. బొప్పాయి ఆకు సారం, ఆకు కూరలు, పండ్లు, ఐరన్ పుష్కలంగా లభించే ఆహార పదార్థాలు, విటమిన్ సి, విటమిన్ కె అధికంగా ఉండే ఆహారాలు, సప్లిమెంట్స్, ఆరోగ్యకరమైన ప్లేట్‌లెట్స్ కౌంట్‌ను పెంచుతాయి. డెంగ్యూ ఇన్‌ఫెక్షన్ చికిత్సకు నిర్దిష్టమైన ఔషధం అంటూ లేదు. డెంగ్యూ జ్వరం ఉందని అనుకుంటే విశ్రాంతి తీసుకోవడం చాలా అవసరం. అలాగే పుష్కలంగా ద్రవాలు తీసుకోవాలి. మూత్రవిసర్జన తగ్గడం, నోరు లేదా పెదవులు పొడిబారడం, నీరసం లేదా గందరగోళం, జలుబు, చేతులు, కాళ్లు బిగుసుకుపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ప్రస్తుత అధ్యయనాల ప్రకారం రానున్న జూన్ సెప్టెంబర్ మధ్య కాలంలో డెంగ్యూ వ్యాపించే అవకాశాలు ఉన్నందున ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్చిపోకుండా పారిశుద్ధం, పరిశుభ్రత చక్కగా ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు.

## విద్వేష ప్రసంగాలతో విషప్రచారం



కుల, మత తేడాలకతీతంగా స్నేహం, సౌభ్రాతృత్వం విరాజిల్లిన నేల భారతదేశం. అయితే పాలక పార్టీ బిజెపి ద్వేషపూరిత ప్రసంగాలు ఈ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ దేశ వాతావరణాన్ని విషతుల్యంగా మారుస్తున్నాయి. ఇండియా హేట్ ల్యాబ్ (ఐహెచ్‌ఎల్) తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2024లో ఈ ధోరణి మరింత విస్తరించింది. ఏప్రిల్ నుంచి జూన్ మధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికలు, ఆపై మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నాయకుల ద్వేషపూరిత ప్రసంగాలు విస్తరించాయి. ఈ నివేదిక కేవలం సంఖ్యలను మాత్రమే వెల్లడించకుండా, ఈ ప్రసంగాల వెనుక ఉన్న వ్యూహాలను, కీలక పాత్రధారులను, వాటి సైద్ధాంతిక ప్రేరణలను కూడా బహిర్గతం చేసింది. 2024 నివేదిక ప్రకారం, ద్వేష ప్రచారంలో బిజెపి, దాని అనుబంధ సంస్థలు ప్రత్యక్షంగా ముడిపడ్డాయి. గత ఎన్నికల్లో ఫ్రింజ్ సంఘాలు మాత్రమే విద్వేష ప్రసంగాలు చేసేవి. కానీ ఈసారి రాష్ట్ర, కేంద్ర స్థాయి నాయకులు స్వయంగా ఈ విష ప్రచారాన్ని నడిపారు. ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ చేసిన ద్వేషపూరిత ప్రసంగాలను దేశమంతా గమనించింది. దీనివల్ల బిజెపి దేశంలోనే అతి పెద్ద విద్వేష ప్రసంగం ప్రచారకారులుగా మారింది. బిజెపి నాయకులు హాజరైన 340 సమావేశాల్లో 29.2 శాతం విద్వేష ప్రసంగాలు జరిగినట్లు నివేదిక వెల్లడించింది. ఇది గతేడాదితో పోలిస్తే పెరిగింది. అయినప్పటికీ, బిజెపి కేవలం 50 సంఘటనలకే బాధ్యత వహించింది. సార్వత్రిక ఎన్నికల సమయంలో బిజెపి చేసిన ద్వేష ప్రసంగాలు మొత్తం 76.7 శాతంగా నమోదు అయ్యాయి. కేవలం బిజెపి మాత్రమేకాదు, విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి), బజరంగ్ దళ్ వంటి హిందూత్వ సంస్థలు కూడా విద్వేష ప్రచారాన్ని మరింత పెంచాయి. వీరు పాల్గొన్న 279 కార్యక్రమాల్లో ద్వేషప్రసంగాలు చోటుచేసుకున్నాయి. మహారాష్ట్రలోని సకల్ హిందూ సమాజ్ 56 ద్వేష ప్రసంగాలను నిర్వహించింది. సురేష్ చవాంకే, కాజల్ హిందుస్తానీ, బిజెపి ఎంఎల్ఎ టి. రాజాసింగ్, నితీష్ రాణే వంటి మతతత్వవాదులు ఈ ప్రచారంలో కీలకంగా వ్యవహరించారు. 2024 ఏప్రిల్ 21న రాజస్థాన్ బన్స్వారాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ముస్లింలను చొరబాటుదారులుగా అభివర్ణిస్తూ, వారు హిందువుల సంపదను దోచుకుంటున్నారని ప్రధాని మోడీ చేసిన ప్రసంగం తీవ్ర ప్రభావం చూపించింది. ఎన్నికల సమయంలో మొత్తం 373 ద్వేషపూరిత ప్రసంగాల ఘటనలు నమోదయ్యాయి. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, జార?ండ్ రాష్ట్రాలు దీని వల్ల అత్యధికంగా ప్రభావితమయ్యాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒక్కరే 58 ద్వేషపూరిత ప్రసంగాలు చేశారు. 'ఓట్ జిహాద్', 'ల్యాండ్ జిహాద్' వంటి భయపెట్టే పదాలను పదేపదే ప్రస్తావించారు. యోగి ఆదిత్యనాథ్ 86 ద్వేష ప్రసంగాలు చేశారు. అంటే ప్రతి నాలుగు రోజులకు ఒకటి చొప్పున విద్వేష ప్రచారం జరిగింది. ఈ ప్రసంగాల్లో ప్రధానంగా ముస్లింలు, క్రైస్తవులు లక్ష్యంగా మారారు. బిజెపి ఎన్నికల వ్యూహం పూర్తిగా మత భయాన్ని రెచ్చగొట్టడంపైనే ఆధారపడింది. ప్రధాని మోడీ, అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్ లాంటి నాయకులు 'హిందువుల ఆస్తులను బంగ్లాదేశ్ చొరబాటుదారులకు, రోహింగ్యా శరణార్థులకు విరాళంగా ఇస్తారు' అంటూ ప్రతిపక్షాలను దుష్ప్రచారం చేశారు. ఈ ప్రసంగాల ప్రభావంగా మత అల్లర్లు, మూకదాడులు, వ్యవస్థాగత వివక్ష పెరిగాయి.

### సోషల్ మీడియా పాత్ర

2024లో ద్వేష ప్రసంగాలు కేవలం బహిరంగ సభలకే పరిమితం కాలేదు. సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా వ్యాప్తి చెందాయి. కొన్ని సెకన్ల వ్యవధిలోనే లక్షలాది మందికి చేరాయి. ఐహెచ్‌ఎల్ నివేదిక ప్రకారం, 995 ద్వేషపూరిత వీడియోలు ఫేస్‌బుక్, యూ ట్యూబ్, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ట్రాక్ చేయబడ్డాయి. ఒక్క ఫేస్‌బుక్‌లోనే 495 వీడియోలు హోస్ట్ చేయబడ్డాయి. 211 వీడియోలు యూట్యూబ్‌లో కనిపించాయి. బిజెపి నాయకుల 266 మైనారిటీ వ్యతిరేక ద్వేష ప్రసంగాలు బహుళ వేదికలలో ప్రత్యక్ష ప్రసారం అయ్యాయి. మొత్తం 1,165 ద్వేష ప్రసంగాల ఘటనల్లో 1,147 ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నట్లు నివేదిక పేర్కొంది. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి యోగి, ఇతర బిజెపి నాయకులు ద్వేషపూరిత కథనాలను ఎన్నికల ప్రచారంలో ప్రోత్సహించారు. ముస్లింలపై ప్రత్యక్ష హింసకు పిలుపునిచ్చిన 259 ప్రసంగాలు నమోదయ్యాయి. ముస్లిం వ్యాపారాలను బహిష్కరించాలని కోరుతూ 111 ప్రసంగాలు, మసీదులు, ముస్లిం ఇళ్లను ధ్వంసం చేయాలని కోరుతూ 274 ప్రసంగాలు, ముస్లింలపై ఆయుధాలు పట్టుకోవాలని కోరుతూ 123 ప్రసంగాలు జరిగాయని నివేదిక వెల్లడించింది. ఉత్తరాఖండ్‌లో విశ్వహిందూ పరిషత్ నిర్వహించిన ఆయుధ పూజ కార్యక్రమంలో ఒక వక్త 'హిందువులు కాని వారిని చంపడం మోక్షానికి దారి తీస్తుంది' అని బహిరంగంగా ప్రకటించాడు. గతేడాది ద్వేష ప్రసంగాలు ముస్లింలను మాత్రమే లక్ష్యం గా చేయలేదు. క్రైస్తవ వ్యతిరేకత కూడా పెరిగింది. 115 ద్వేష ప్రసంగాలు క్రైస్తవులను లక్ష్యంగా చేసుకున్నవిగా నమోదు అయ్యాయి. 2024 మార్చిలో అసోంలోని హిందూ జాతీయవాద సంస్థలు క్రైస్తవ పాఠశాలలపై దాడులకు పిలుపునిచ్చాయి. ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రీయ బజరంగ్ దళ్ నాయకులు కాథలిక్ పాఠశాలలపై దాడులు చేయాలని కోరారు. ఈ ద్వేష ప్రచారాల ప్రభావంగా మూకదాడులు, బలవంతపు పునఃమార్పిడి ఘటనలు పెరిగాయి. ఇండియా హేట్ ల్యాబ్ 2024 నివేదిక ఓ భయంకరమైన వాస్తవాన్ని వెల్లడిస్తోంది. ద్వేష ప్రసంగాలు ఉద్దేశపూర్వక రాజకీయ ప్రాజెక్టుగా మారాయి. ముస్లింలను, క్రైస్తవులను అణగదొక్కేందుకు, భారత ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసేందుకు రూపొందించబడ్డాయి. ఈ ద్వేష ప్రచారం ప్రభావాలు రాబోయే సంవత్సరాల్లో మరింత పెరిగే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది.

## భరతమాత ముద్దుబిడ్డ ఆజాద్



ఆ పేరు చెప్తే బ్రిటీష్ పాలకుల గుండెల్లో గుబులు రేగుతుంది. ఆ పేరు వింటే తెల్లదొరల వెన్నులోవణుకు పుడుతుంది. బ్రిటీషర్ల దాస్యశృంఖలాల నుంచి భరతమాతకు విముక్తి కలిగించడంకోసం ఎందరో మహాత్ములు తమ ప్రాణాలను ఫణంగా పెట్టారు. వారిలో ఒకరు చంద్రశేఖర్ అజాద్. చంద్రశేఖర్ ఆజాద్ పూర్తి పేరు చంద్రశేఖర్ సీతారామ్ ప్రసాద్ తివారి. 1906 జులై 23న మధ్యప్రదేశ్ అలీరాజ్‌పూర్ జిల్లాలోని భబ్రా పట్టణం, నగర పంచాయతీలో పండిట్ సీతారాం తివారీ, జగ్రాణి దేవి దంపతులకు జన్మించాడు. ప్రాథమిక విద్యను ఝబువా జిల్లాలోని భబ్రా గ్రామంలో, ఉన్నత విద్యను వారణాసిలోని కాశీ విద్యాపీఠంలో అభ్యసించాడు. చదువులో రాణించలేక 13వ ఏట ముంబయికి పారిపోయి ఓ మురికివాడలో కూలీగా పనిచేసి దేశ స్వాతంత్ర్య కాంక్షతో తిరిగి పోరాటంలోకి వచ్చి అమరవీరుడయ్యాడు. నేడు ఆ మహావీరుడి 94వ వర్ధంతి. బ్రిటీష్ వలసవాదం నుండి స్వాతంత్ర్యం కోసం భారత విప్లవాత్మక ఉద్యమంలో అత్యంత ఆకర్షణీయమైన హీరోలలో చంద్రశేఖర్ ఆజాద్ వారిలో మణిహారంలో కలిగితురాయి లాంటివారు. వాస్తవానికి ఆజాద్ హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీకి నాయకుడు. దానికి భగత్ సింగ్ రాజకీయ సిద్ధాంతకర్త అయితే, ఆజాద్ దాని సాయుధ విభాగానికి కమాండర్- ఇన్ -చీఫ్. 1931లో ఇద్దరూ ఒకరికొకరు ఒక నెల వ్యవధిలో అమరవీరులయ్యారు. ఇద్దరూ రాబోయే కాలాలకు భారతీయ యువతకు చిహ్నాలుగా మారారు. వారు తమ విప్లవాత్మక జీవితం, వలసవాద బారినుండి భారత స్వేచ్ఛకోసం బలిదానం చేసిన సమయంలో చేసినట్లుగానే నేటికీ స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం పోరాడే యువతకు ఆదర్శం. బ్రిటీష్ పాలకుల నుంచి దేశ దాస్యశృంఖలాల విముక్తికోసం పోరాడిన వీరులు ఎందరో ఉన్నారు. నీ పేరేంటి అంటే ఆజాద్ అని, తండ్రి పేరు స్వాతంత్ర్యం అని, అడ్రస్ జైలు అని 15 ఏళ్ల కుర్రాడు ధైర్యంగా ఈ సమాధానాలు చెబుతుంటే న్యాయమూర్తికి ఎక్కడలేని కోపం వచ్చింది. 23 వారాల జైలు రోజూ 15 కొరడా దెబ్బలు శిక్షగా విధించాడు. ఆ క్షణమే మళ్లీ జీవితంలో ఆంగ్లేయులకు దొరక బోనని ప్రతినబూనిన ఆ కుర్రవాడు చంద్రశేఖర్ ఆజాద్‌గా పేరొందాడు. తల్లి కోరిక మేరకు ఉన్నత చదువుకోసం వారణాసి సంస్కృత పాఠశాలలో చేరాడు. అక్కడ ఉండగానే జలియన్‌వాలాబాగ్ ఊచకోత చోటుచేసుకుంది. ఆగ్రహంతో కదిలిపోయిన ఆజాద్ జాతీయోద్యమంలో దూకాడు. సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా అరెస్టయినప్పుడే న్యాయమూర్తికి ధైర్యంగా సమాధానాలిచ్చి జైలుపాలయ్యాడు. అప్పుడే మళ్లీ జైలుకు రానని స్వేచ్ఛగా మరణిస్తానని ప్రతిజ్ఞ చేశాడు. ఇంతలో చౌరీచౌరా సంఘటనానంతరం భారతీయులపై జరిగిన హత్యాకాండను చూసి చలించపోయి ఆయన విప్లవకారుడుగా మారాడు.ద ఎలాగైనా భారత్‌కు బ్రిటీష్ వారి నుంచి విముక్తి కలిగించాలని విప్లవమార్గం వైపు మళ్లాడు.

రామ్ ప్రసాద్ బిస్మిల్, అష్ఫుల్లాఖాన్‌ల ప్రభావంతో హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ (హెచ్‌ఆర్ఎ)లో చేరాడు. కకోరి రైలు దోపిడీ తర్వాత బిస్మిల్ తదితరులను ఆంగ్లేయ ప్రభుత్వం అరెస్టు చేసి ఉరితీసింది. ఈ కేసులో పట్టుబడకుండా తప్పించుకున్న ఆజాద్, భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ తదితరులతో కలసి హెచ్‌ఆర్ఎను హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ (హెచ్ఎస్ఆర్ఎ) గా పునర్వ్యవస్థీకరించాడు. ఝాన్సీ సమీపంలోని అడవుల్లో సహచరులకు తుపాకీ కాల్చటంలో శిక్షణ ఇచ్చాడు. మూడేళ్ల పాటు ఈ బృందం ఆంగ్లేయులకు చుక్కలు చూపించింది. 1926లో ఏకంగా వైస్రాయ్ ప్రయాణిస్తున్న రైలునే పేల్చేయటానికి ప్రయత్నించింది. లాహోర్‌లో భగత్‌సింగ్‌తో కలసి డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్‌ను కాల్చిచంపింది. ఆ ఘటనలో కూడా ఆజాద్ తుపాకీకి పనిచెప్పాడు. కుటుంబ నేపథ్యాలు భిన్నమైనా ఆజాద్, భగత్‌లకు మంచి స్నేహం కుదిరింది. ఇద్దరూ సమాజంలో సమానత్వం, ఆంగ్లేయుల నుంచి విముక్తిని బలంగా కోరుకున్నారు. లాహోర్ దాడికి ముందు ఎవర్ని పెళ్లాడతావ్ అని భగత్‌సింగ్ సరదాగా అడిగితే.. 'బమ్‌తుల్ బుఖారాగా పిలుచుకొనే తన పిస్తోల్‌తో పెళ్లి ఎప్పుడో అయిపోయింది' అని బదులిచ్చాడు ఆజాద్. ఎంత ప్రయత్నించినా దొరక్కుండా తప్పించుకుంటూ ఆజాద్ ఆంగ్లేయులకు కంట్లో నలుసుగా మారాడు. 1931 ఫిబ్రవరి 27న సుఖ్‌దేవ్‌తో మాట్లాడటానికి అలహాబాద్‌లోని ఆల్‌ఫ్రెడ్ పార్క్‌కు చేరుకున్నాడు. ఆజాద్ పాత సహచరులిద్దరు దీనిపై ఆంగ్లేయ సిఐడి అధికారి నాట్‌బోవర్‌కు సమాచారం అందించారు. వెంటనే బ్రిటీష్ పోలీసులు పార్క్‌ను నాలుగు వైపుల నుంచీ చుట్టుముట్టారు. కాల్పులు మొదలయ్యాయి. సుఖ్‌దేవ్ తప్పించుకొని పారిపోగా ఆజాద్ దొరికిపోయాడు. చెట్టుచాటు నుంచి కాలుస్తూ తప్పించుకోవాలని చూసినా కుదరలేదు. చివరకు పోలీసులు దగ్గరికి వస్తుండటంతో ఆంగ్లేయులకు పట్టుబడననే ప్రతిజ్ఞను నిలబెట్టుకుంటూ చివరి బుల్లెట్‌ను తన తలకే గురిపెట్టుకొని ప్రాణాలు విడిచాడు ఆజాద్. అప్పుడు ఆయన మృతదేహాన్ని ప్రజలకు చెప్పకుండా శ్మశానానికి తరలించింది ఆంగ్లేయ ప్రభుత్వం. కానీ ఎలాగోలా విషయం తెలియగానే ప్రజలు అక్కడికి భారీస్థాయిలో చేరుకున్నారు. ఆయన చితాభస్మాన్ని తీసుకొని ఊరంతా ఊరేగించారు. ఆజాద్ మరణించిన ఆ పార్క్‌కు ఇప్పుడు ఆయన పేరే పెట్టారు. నేడు సమాజంలో సామాజిక స్పృహ కొరవడుతోంది. చదువు, ఉద్యోగం, కుటుంబం తప్ప సమాజం, దేశం కోసం పని చేయాలనే తపన తగ్గిపోతోంది. నాకేంటి? అనే స్వార్థం ఆవరిస్తోంది. చుట్టూ అన్యాయం జరుగుతున్నా, నిర్బంధం కొనసాగుతున్నా స్పందించలేకపోతున్నాం. నిర్బంధాన్ని, అణచివేతను తన జీవితంలో ఏ కోశానా ఒప్పుకోని అమరవీరుడు చంద్రశేఖర్ ఆజాద్ నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తి. నేటి పరిస్థితుల్లో చంద్రశేఖర్ ఆజాద్‌ను స్మరించుకోవడం అంటే రోజురోజుకు దేశంలో పెరుగుతున్న నియంతత్వ పరిస్థితులు,స్వేచ్ఛ మీద, స్వేచ్ఛ కోసం పోరాడేవారి మీద దాడులు, దౌర్జన్యాలు పెరిగాయి. దబోల్కర్, గోవింద్ పన్సారే, గౌరీ లంకేష్ తదితరులను హత్య చేసిన ఘటనలు మన కళ్ళ ముందే జరిగాయి. మూఢనమ్మకాలు, అశాస్త్రీయమైన పద్ధతులు, హేతువాదంపై దాడి, సామాజిక అణిచివేత వంటి దౌర్భాగ్య పరిస్థితులను ఎదురించి పోరాడటమే చంద్రశేఖర్ ఆజాద్‌కు మనమిచ్చే నిజమైన నివాళి.